సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
హైదరాబాద్
శనివారం, 1.08.2026
www.mudranews.in | @mudranews
సంపుటి :13
సంచిక : 270
పేజీలు : 08 వెల:
రూ. 5

# యువతకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్..!



- స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
- విదేశీ ఉద్యోగాలకు భాషా శిక్షణ, టామ్ కామ్ కీలక బాధ్యతలు
- ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఈవీ-డ్రోన్ కోర్సులు
- నర్సింగ్ కాలేజీల విస్తరణపై సీఎం కీలక ఆదేశాలు

**ముద్ర , హైదరాబాద్ :**
రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో కార్మిక, ఉపాధి కల్పన (శక్తి) శాఖపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా సీఎం పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని అధునాతన రీతిలో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు వీలుగా యూనివర్సిటీలో ప్రత్యేక 'రీసెర్చ్ సెంటర్'ను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా, తెలంగాణ యువతకు విదేశాల్లో భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు లభిస్తున్న నేపథ్యంలో, దానికి అనుగుణంగా స్కిల్ యూనివర్సిటీలోనే విదేశీ భాషలు నేర్పించేందుకు ప్రత్యేక వింగ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సీఎం స్పష్టం చేశారు.

### ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఏటీసీల్లో ఈవీ డిమాండ్ కోర్సులు

ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యంతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంచేందుకు ప్రముఖ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్...

మిగతా 2వ పేజీలో...

## 'పెద్ది'కి అశ్రునివాళి

- నల్లబెల్లిలో అంత్యక్రియలు
- స్వయంగా హాజరుకానున్న కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు
- కేసీఆర్ సంతాపం

2



## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు



- రూ.4.5 లక్షల కోట్ల అభివృద్ధి ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్
- కిసాన్ సమ్మాన్, సౌర విద్యుత్, సముద్ర అన్వేషణకు భారీ నిధుల కేటాయింపు
- ఫ్లోటింగ్ సోలార్‌తో 5,000 మెగావాట్ల లక్ష్యం..
- ఐదేళ్లలో 7 రెట్లు విస్తరణ
- వ్యవసాయం, క్రీడలు, ఇంధన రంగాలకు వేల కోట్లతో భారీ ప్రోత్సాహం
- సూర్య సరోవర్ నుంచి ఖేలో ఇండియా వరకు కీలక పథకాలకు కేబినెట్ ఆమోదం

2

## ఏసీబీ కోర్టుకు కేటీఆర్



### ఫార్ములా ఈ-రేసు కేసులో హాజరు

- రూ. లక్ష పూచీకత్తు, ఇద్దరు షూరిటీల సమర్పణ
- కేటీఆర్‌తో పాటు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి కోర్టు ఎదుట హాజరు
- రూ.55 కోట్ల నిధుల బదిలీపై ఏసీబీ అభియోగాలు..
- రాజకీయ కక్ష సాధింపు కోసమే కేసులు పెట్టారని కేటీఆర్ ఆరోపణ..

2

## అమెరికా ఓటర్ల డేటాపై చైనా సైబర్ దాడి..

- 22 కోట్ల మందికి పైగా వివరాలు హ్యాక్
- 2022లోనే చైనా సైబర్ కార్యకలాపాల గుర్తింపు
- ఎన్నికల ప్రభావం.. జోక్యం మధ్య తేడా
- వైట్ హౌస్ వెల్లడి

2

# కేబినెట్ విస్తరణకు బ్రేక్..!

- ఢిల్లీ హైకమాండ్ క్లాస్..
- ఆశావహ ఎమ్మెల్యేలకు ఢిల్లీ నుంచి నిరాశ
- పాలనపైనే దృష్టి పెట్టాలని కాంగ్రెస్ పెద్దల ఆదేశం
- కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే
- అసంతృప్తి భయంతో విస్తరణ వాయిదా
- మంత్రి బెర్తుల కంటే పార్టీ బలోపేతానికే ప్రాధాన్యం
- స్థానిక ఎన్నికల దాకా ఇదే మంత్రివర్గం..!
- మంత్రి రేసులో ఉన్న నేతలకు రివర్స్ షాక్..!



**ముద్ర డెస్క్:**
తెలంగాణ కాంగ్రెస్‌లో గత కొన్ని నెలలుగా హాట్ టాపిక్‌గా మారిన మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం తాత్కాలికంగా బ్రేక్ వేసింది. ఢిల్లీలో మూడు రోజుల పాటు జరిగిన ఏఐసీసీ సమన్వయ కమిటీ సమావేశాలు, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలతో జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ప్రస్తుతం కేబినెట్ విస్తరణ లేదా మార్పుచేర్పుల జోలికి వెళ్లవద్దని హైకమాండ్ నిర్ణయించినట్లు పార్టీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. దీంతో చాలా కాలంగా మంత్రి పదవుల కోసం ఎదురుచూస్తున్న ఆశావహ ఎమ్మెల్యేలకు భారీ నిరాశ ఎదురైంది.

పార్టీలో ఇప్పటికే పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం పోటీ పడుతుండగా, ఈ సమయంలో కొత్తగా బెర్తులు భర్తీ చేయడం లేదా రీషఫుల్ చేపడితే అసంతృప్తి తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని అధిష్ఠానం భావించినట్లు తెలుస్తోంది. ఇటీవల కర్ణాటక కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణ తర్వాత తలెత్తిన అంతర్గత విభేదాలు, అసంతృప్తి పరిణామాలను అధ్యయనం చేసిన కాంగ్రెస్ పెద్దలు తెలంగాణలో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే జాగ్రత్త పడాలని నిర్ణయించినట్లు సమాచారం. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కూడా పూర్తికాకముందే అంతర్గత కుమ్ములాటలు బయటపడితే ప్రభుత్వం, పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందనే అభిప్రాయంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### జెన్-జీ కోటా.. కొత్త సమీకరణాలతో చిక్కుముడి

మంత్రి పదవుల పోటీ ఇప్పుడు సీనియర్లకే పరిమితం కాలేదు. జెన్-జీ నినాదంతో యువ ఎమ్మెల్యేలకు కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచన పార్టీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి కూడా యువతకు అవకాశాలు కల్పించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి వంటి సీనియర్ నేతలు కూడా తమకు అవకాశం కల్పించాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఇక సామాజిక సమీకరణాలు కూడా అధిష్ఠానానికి పెద్ద సవాలుగా మారాయి. రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం, ప్రాంతీయ సమీకరణాలు, స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలు కలిసి మంత్రివర్గ విస్తరణను మరింత క్లిష్టంగా మార్చాయి. ఎవరికి అవకాశం ఇచ్చినా మరో వర్గంలో అసంతృప్తి చెలరేగే పరిస్థితి నెలకొనడంతో ప్రస్తుతం నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

### పాలనపై ఫోకస్.. ఢిల్లీ నుంచి స్పష్టమైన సందేశం

ఢిల్లీలో జరిగిన సమావేశాల్లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణ నాయకత్వానికి స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. మంత్రి పదవుల చర్చలను పక్కనపెట్టి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని సూచించినట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేయడం, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, ప్రజల్లో..

మిగతా 2వ పేజీలో...



## తెలంగాణలో 'సర్' గడువు పొడిగింపు

- సర్ గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు.
- ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణకు మరో వారం గడువు.
- రాష్ట్రంలో 77.12% సర్ ప్రక్రియ పూర్తి.
- రెండోసారి గడువు పెంచిన ఎన్నికల సంఘం.
- అర్హులందరికీ అవకాశం.. ఆగస్టు 10 వరకు ఫారాల స్వీకరణ.

3

## కాంగ్రెస్ వరద కాలువలతోనే ఎల్లంపల్లికి జలకళ..

- బీఆర్ఎస్ అబద్ధాలన్నీ కొట్టుకుపోయాయి"
- కరువును కోరుకోవడం ప్రతిపక్ష ధోరణి కాదు...
- రైతు సంతోషాన్ని చూసి బాధపడటం దురదృష్టకరం
- శ్రీపాద ఎల్లంపల్లి నిండిపోవడం కాంగ్రెస్ దూరదృష్టికి నిదర్శనం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

3



## పార్లమెంట్‌లో నిరసనల హోరు

- రాజ్యసభ సోమవారానికి వాయిదా
- లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకు నిలిపివేత
- పప్పూ యాదవ్ స్వామీజీ వేషంలో నిరసన..
- అయోధ్య హుండీ చోరీపై ఎంపీల వినూత్న నిరసన
- అమిత్ షా రాజీనామా డిమాండ్.

2

# గోదావరి ఉగ్రరూపం..

- ఉత్తర తెలంగాణ జలదిగ్బంధం!
- భద్రాచలం వద్ద తొలి ప్రమాద హెచ్చరిక..
- 43 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం
- మేడిగడ్డలో 10 లక్షల క్యూసెక్కుల ప్రవాహం
- మరో 24-36 గంటల్లో మరింత ఉధృతి
- తెలంగాణ–మహారాష్ట్ర రాకపోకలు బంద్
- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

**హైదరాబాద్/భద్రాచలం/కాళేశ్వరం, ముద్ర ప్రతినిధులు:**
ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రతో పాటు ఉత్తర తెలంగాణలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి ప్రధాన ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో గోదావరి నదిలోకి భారీ ఎత్తున వరద నీరు చేరుతుండగా, భద్రాచలం నుంచి కాళేశ్వరం వరకు నది ఉధృతంగా ప్రవహిస్తోంది. నది తీర ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

శుక్రవారం ఉదయం 10:14 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరుకోవడంతో తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం ఇంకా కొనసాగుతుండటంతో నీటిమట్టం మరింత పెరిగే అవకాశముందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఇంద్రావతి నది నుంచి రికార్డు స్థాయిలో దాదాపు 10 లక్షల క్యూసెక్కుల వరద గోదావరిలో కలుస్తుండటంతో ప్రవాహం గంట గంటకూ పెరుగుతోంది. వరద అంచనాల ప్రకారం రాబోయే 24 నుంచి 36 గంటల్లో భద్రాచలం,

మిగతా 2వ పేజీలో...



తెలంగాణ మహారాష్ట్ర మధ్య తెగిపోయిన రైలు బ్రిడ్జి

## ఇదీ AI ముద్ర



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 1.08.2026
www.mudranews.in | @mudranews

# జనరల్ న్యూస్
# GENERAL NEWS

## టాయిలెట్స్ : స్క్వాటింగ్ భంగిమ జీర్ణక్రియకు మేలు

ఇండియన్ టాయిలెట్‌లో స్క్వాటింగ్ పొజిషన్ వల్ల మలవిసర్జన సులభంగా జరుగుతుంది. రెక్టమ్ సహజంగా తెరుచుకోవడంతో ఎక్కువ ఒత్తిడి అవసరం ఉండదు.మలబద్ధకం వచ్చే ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది.



## ఏపీ పర్యటనకు ప్రధాని మోదీ

**ముద్ర, అమరావతి :**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 1న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విజ యనగరం జిల్లా భోగాపురంలో రూ.17,900 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభో త్సవాలు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా రూ.5,640 కోట్ల వ్యయంతో నిర్మించిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ప్రధాని ప్రారంభించనున్నారు. అలాగే రూ. 460కోట్లతో విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న ఆంధ్రప్రదేశ్ తొలి సెమీ కండక్టర్ తయారీ కేంద్రానికి శంకు స్థాపన చేయనున్నారు. ఈ ప్లాంట్‌లో ఏడాదికి సుమారు 9.6 కోట్ల (96 మిలియన్) సెమీకండక్టర్ చిప్‌లు తయారు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదే కార్యక్రమంలో రూ.5,550 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న కర్నూలు-IV పునరుత్పాదక ఇంధన జోన్ విద్యుత్ ప్రసార వ్యవస్థ ప్రాజెక్టుకు కూడా ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. అదనంగా కర్నూలు, అనంతపురం సోలార్-విండ్ ఎనర్జీ జోన్లకు సంబంధించిన రూ.3,550 కోట్లతో పాటు రూ.820 కోట్ల విలువైన ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అలాగే రూ.1,880 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన జాతీయ రహదారి ప్రాజెక్టులకు కూడా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా విజయవాడలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు విశాఖపట్నం--హైదరాబాద్ మధ్య ప్రయాణ సమయం తగ్గి ప్రాంతీయ అనుసంధానం మరింత మెరుగుపడుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ పర్యటన అనంతరం ప్రధాని మోదీ కర్ణాటకలోని మైసూరుకు చేరుకుని స్వామి వివేకానంద సాంస్కృతిక యువ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

## ఏసీబీ కోర్టుకు కేటీఆర్

**ముద్ర, హైదరాబాద్:**

తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఫార్ములా ఈ-రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ శుక్రవారం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఈ కేసులో ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుని సమన్లు జారీ చేయడంతో కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులు కూడా కోర్టు ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం న్యాయస్థానం తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేసింది. ఈ కేసులో ప్రథమ నిందితుడిగా ఉన్న కేటీఆర్‌తో పాటు అప్పటి పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి కూడా కోర్టుకు హాజరయ్యారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు ముగ్గురూ రూ.1 లక్ష పూచీకత్తు సమర్పించడంతో పాటు ఇద్దరు వ్యక్తుల షూరిటీలను సమర్పించి బెయిల్ నిబంధనలను పూర్తి చేశారు. కేటీఆర్ కోర్టుకు చేరుకున్న సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు కోర్టు ప్రాంగణానికి చేరుకుని సంఘీభావం తెలిపారు. పార్టీ కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేసు సీజన్-10 నిర్వహణలో ఆర్థిక అక్రమాలు జరిగాయని ఏసీబీ ఆరోపిస్తోంది. కేబినెట్, ఆర్థిక, న్యాయ శాఖల ముందస్తు అనుమతులు లేకుండానే హెచ్ఎండీఏ ద్వారా యూకేకు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు రూ.55 కోట్లకు పైగా నిధులను విదేశాలకు బదిలీ చేశారని అభియోగాలు మోపింది. ఈ వ్యవహారంపై 77 పేజీల ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసిన ఏసీబీ, 14 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు పేర్కొంది. హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా, ఆటోమొబైల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే నిర్ణయాలు తీసుకున్నామని, ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనాలు లేదా నిధుల దుర్వినియోగం జరగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ కేసును నమోదు చేసిందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, చివరికి సత్యమే గెలుస్తుందని ఆయన తెలిపారు. విచారణ ముగిసిన అనంతరం కేటీఆర్ కోర్టు ప్రాంగణం నుంచి వెళ్లిపోయారు. తదుపరి విచారణను ఆగస్టు 25కు వాయిదా వేయడంతో ఆ రోజు ఈ కేసులో కోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# కేబినెట్ విస్తరణకు బ్రేక్..!

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంచడమే ప్రస్తుతం ప్రధాన లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేసినట్లు సమాచారం.

ప్రతి 45 రోజులకు ఒకసారి పీసీసీ సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయాన్ని పెంచాలని కూడా ఆదేశాలు వెళ్లినట్లు తెలుస్తోంది. రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఓటర్ల నమోదు కార్యక్రమం, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేతలకు సూచించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ఆశావహులకు నర్మగర్భ హెచ్చరిక

మంత్రి పదవుల కోసం తరచూ ఢిల్లీ చుట్టూ తిరగడం కంటే నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేయడం, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపైనే దృష్టి పెట్టాలని ఆశావహులకు అధిష్ఠానం నర్మగర్భంగా హెచ్చరికలు జారీ చేసినట్లు



సమాచారం. పదవుల కోసం పోటీ కంటే ప్రభుత్వ పనితీరుతోనే ప్రజల మద్దతు సంపాదించాలని సూచించినట్లు తెలుస్తోంది.

### ప్రస్తుతానికి 'నో ఛేంజ్'.. తర్వాతే నిర్ణయం

మొత్తంగా చూస్తే, తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణపై నెలలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు ఢిల్లీ హైకమాండ్ తాత్కాలికంగా తెరదించింది. ప్రస్తుతం కేబినెట్‌ను కదిలించడం కంటే ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంపైనే పూర్తి దృష్టి పెట్టాలని నిర్ణయించినట్లు స్పష్టమవుతోంది. ఢిల్లీ పర్యటనతో మంత్రి పదవులపై శుభవార్త వస్తుందని ఆశించిన ఆశావహులకు మాత్రం అధిష్ఠానం రివర్స్ షాక్ ఇచ్చినట్టే అయింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ మరోసారి నిరవధికంగా వాయిదా పడినట్లుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# గోదావరి ఉగ్రరూపం..

మొదటిపేజీ తరువాయి

మేడిగడ్డ వద్ద గోదావరి ప్రవాహం 12 నుంచి 17 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.ఎస్ఆర్ఎస్పీ, ఎల్లంపల్లి, సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల ద్వారా భారీ ఎత్తున వరద నీరు దిగువకు విడుదల అవుతుండటంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో అప్రమత్తత కొనసాగుతోంది. వరద ప్రభావిత గ్రామాల్లో రెవెన్యూ, పోలీసు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండగా, ప్రజలు నదిలోకి వెళ్లొద్దని, చేపల వేటకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

### కాళేశ్వరం వద్ద ఉగ్రరూపం

కాళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం మరింత ఉద్ధృతంగా కొనసాగుతోంది. శుక్రవారం మధ్యాహ్నం 1 గంటకు పీడబ్ల్యూసీ కాళేశ్వరం స్టేషన్ వద్ద నీటిమట్టం 12.300 మీటర్లకు, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద 96.40 మీటర్లకు చేరింది. బ్యారేజ్ వద్ద 10 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, అంతే స్థాయిలో అవుట్‌ఫ్లో నమోదవుతుండటంతో వరద నీటిని దిగువకు తరలించేందుకు 85 గేట్లను పూర్తిగా ఎత్తివేశారు. అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వరద అంచనాలను సమీక్షిస్తున్నారు.

### జలదిగ్బంధంలో ఉత్తర తెలంగాణ

మరోవైపు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వర్షాలు సాధారణ జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోగా, ప్రధాన రహదారులపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పలు చోట్ల కల్వర్టులు, రహదారులు దెబ్బతినడంతో గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

### తెలంగాణ మహారాష్ట్ర రాకపోకలు నిలిచివేత

భారీ వర్షాలు, వరదల కారణంగా తెలంగాణ--మహారాష్ట్రను కలిపే పలు ప్రధాన రహదారులపై నీరు



ప్రవహిస్తుండటంతో రాకపోకలను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాలను మళ్లిస్తున్నారు. లోతట్టు వంతెనలు, కాజ్‌వేలు దాటేందుకు ప్రయత్నించవద్దని అధికారులు ప్రజలకు సూచించారు. వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించడంతో రాష్ట్ర యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలను వేగవంతం చేసింది.

# పార్లమెంట్‌లో నిరసనల హోరు

**ముద్ర, న్యూఢిల్లీ:**

పార్లమెంట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమైన వెంటనే ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో తీవ్ర గందరగోళం నెలకొంది. నినాదాలు, నిరసనల మధ్య సభా కార్యక్రమాలు సజావుగా సాగకపోవడంతో రాజ్యసభను సోమవారం వరకు వాయిదా వేయగా, లోక్‌సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. పార్లమెంట్ మకర ద్వారం వద్ద కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు ధర్నా నిర్వహించారు. విద్యార్థులపై పోలీసులు పెల్లెట్ గన్స్ ఉపయోగించడాన్ని ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాల ని కోరారు. అలాగే అమిత్ షా స్వయంగా పార్లమెంట్‌కు వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు అయోధ్య హుండీ విరాళాల చోరీ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని సమాజ్‌వాదీ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ అంశంపై వినూత్నంగా నిరసన వ్యక్తం చేస్తూ రెండు హుండీలు ఏర్పాటు చేసి వాటిలో విరాళాలు వేశారు. ఎంపీ పప్పూ




యాదవ్ స్వామీజీ వేషధారణలో వచ్చి సభ్యుల నుంచి చందాలు సేకరించగా, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కూడా హుండీలో డబ్బులు వేసి నిరసనకు సంఘీభావం తెలిపారు. ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలు కొనసాగడంతో సభా కార్యక్ర మాలు పలుమార్లు అంతరాయం కలిగాయి. దీంతో రాజ్యసభను సోమవారం వరకు వాయిదా వేయగా, లోక్‌సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

## యువతకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్..!

మొదటిపేజీ తరువాయి



అవకాశాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అలాగే అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో (ATC) మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) సర్వీసింగ్ కోర్సులతో పాటు 'డ్రోన్ టెక్నాలజీ' సంబంధిత కోర్సులను తక్షణమే ప్రవేశపెట్టాలని అధికారులకు సూచించారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (TOMCOM) వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. విదేశాలకు వెళ్లాలనుకునే నిరుద్యోగ యువతకు పాస్‌పోర్ట్ ఇప్పించే ప్రక్రియ నుంచి మొదలుకొని, విదేశీ కంపెనీల్లో సరైన ఉద్యోగాలు సాధించే వరకు అన్ని బాధ్యతలను టామ్‌కామ్‌యే దగ్గరుండి చూసుకోవాలని ఆదేశించారు. దీనితో పాటు, అంతర్జాతీయంగా రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో కొత్త నర్సింగ్ కళాశాలల ఏర్పాటుకు తగిన అనుమతులు మంజూరు చేయాలని అధికారులను కోరారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**ముద్ర, ఢిల్లీ :**

కేంద్ర కేబినెట్ నేడు రూ.4.5 లక్షల కోట్ల విలువైన పథకాలు, ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ వివరాలను మంత్రి అశ్విని వైష్ణవ్ తాజాగా వెల్లడించారు. మొత్తం 4,50,988 కోట్ల రూపాయల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానమంత్రి సూర్య సరోవర్ యోజనకు 5,070 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు. ఇప్పటికే తలసరి సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంలో భారత్ మొదటి స్థానంలో ఉందని మంత్రి అన్నారు. ఈ పథకం కింద డ్యామ్‌లు, సరస్సులపై ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి 5000 మెగా వాట్స్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని అన్నారు. రాబోయే ఐదేళ్లల్లో ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్ విద్యుత్ ఉత్పత్తిని 7 రెట్లు పెంచుతామని చెప్పారు.

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధికి 3,15,614 కోట్ల రూపాయలు కేటాయించినట్టు మంత్రి తెలిపారు. 2026-2030 మధ్య కాలానికి ఈ మొత్తాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక సముద్ర మంథన్ పథకానికి 84,084 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. 2030-31 వరకూ ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సముద్రం అడుగున దాగున్న ముడిచమురు, సహజవాయువు వనరుల గుర్తింపు కోసం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఖేలో ఇండియా పథకానికి సంబంధించి కేంద్రం రాబోయే ఐదేళ్ల కాలానికి రూ.29,054 కోట్లు కేటాయించిందని కూడా మంత్రి తెలిపారు. యూనీ డైరెక్షనల్ ట్విన్ ట్యూబ్ టన్నుల్స్ నిర్మాణానికి 9,779 కోట్ల రూపాయలు కేటాయించామని చెప్పారు.

# 'పెద్ది'కి అశ్రునివాళి





**ముద్ర, హైదరాబాద్ :**

బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి (51) కన్నుమూశారు. గత కొద్ది రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గురువారం అర్ధరాత్రి 12:51 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు వెల్లడించారు. ఆయన మరణంతో బీఆర్ఎస్ శ్రేణులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన పార్థివ దేహాన్ని హైదరాబాద్ నుంచి స్వగ్రామమైన వరంగల్ జిల్లా నల్లబెల్లికి తరలించారు. శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు ఆయన అంత్యక్రియలు జరిగే అవకాశం ఉంది. ఈ నెల 26న హనుమకొండలో ఉన్న సమయంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి తీవ్ర ఛాతినొప్పి రావడంతో వెంటనే స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు కార్డియాక్ అరెస్ట్ వచ్చినట్లు గుర్తించి దాదాపు గంటపాటు పలుమార్లు సీపీఆర్ నిర్వహించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించి వెంటిలేటర్‌పై ఉంచి వైద్యం అందించారు. అయితే ఆక్సిజన్ లోపం కారణంగా మెదడుకు తీవ్ర నష్టం జరిగినట్లు వైద్య పరీక్షల్లో తేలిందని, ఐదు రోజులపాటు చికిత్స పొందిన అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించి కన్నుమూశారని వైద్యులు తెలిపారు. 1974 ఆగస్టు 6న వరంగల్ జిల్లా నల్లబెల్లిలో రైతు కుటుంబంలో జన్మించిన పెద్ది సుదర్శన్ రెడ్డి విద్యార్థి దశలోనే రాజకీయాల్లో అడుగుపెట్టారు. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయ ప్రయాణం ప్రారంభించిన ఆయన, అనంతరం యువజన కాంగ్రెస్‌లో వివిధ బాధ్యతలు నిర్వహించారు. 2001లో టీఆర్ఎస్‌లో చేరి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. 2015లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా విజయం సాధించి ఎమ్మెల్యేగా సేవలందించారు.

2023 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి మరణం తెలంగాణ రాజకీయాల్లో తీరని లోటుగా పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.

# అమెరికా ఓటర్ల డేటాపై చైనా సైబర్ దాడి..

**ముద్ర డెస్క్ :**

అమెరికా ఎన్నికల భద్రతకు సంబంధించి సంచలన విషయాలను వైట్ హౌస్ బయటపెట్టింది. తాజాగా విడుదల చేసిన డీక్లాసిఫైడ్ ఇంటెలిజెన్స్ పత్రాల ప్రకారం, చైనా (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) మరియు దానికి అనుబంధంగా పనిచేసే సైబర్ నెట్‌వర్క్‌లు అమెరికాకు చెందిన సుమారు 22 కోట్ల మంది ఓటర్ల రిజిస్ట్రేషన్ వివరాలను కొనుగోలు చేయడం, దొంగిలించడం లేదా హ్యాక్ చేయడం ద్వారా సేకరించినట్లు పేర్కొంది. ఇందులో ప్రజలకు అందుబాటులో లేని గోప్యమైన సమాచారం కూడా ఉన్నట్లు వైట్ హౌస్ వెల్లడించింది. వైట్ హౌస్ గవర్నమెంట్ ట్రాన్స్‌పరెన్సీ టాస్క్ ఫోర్స్ విడుదల చేసిన ఈ ఫ్యాక్ట్ షీట్‌కు అమెరికా ఇంటెలిజెన్స్ వ్యవస్థలోని కీలక సంస్థలు ఆమోదం తెలిపినట్లు పేర్కొంది. ఇందులో ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ (ODNI), నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ (NSA), సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (CIA), డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (ఢిహెచ్ఎస్) అధికారులు భాగస్వాములయ్యారు. ఈ నివేదిక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల విదేశీ ఎన్నికల జోక్యానికి సంబంధించిన ఇంటెలిజెన్స్ పత్రాలను డీక్లాసిఫై చేయాలన్న నిర్ణయం తర్వాత వెలుగులోకి వచ్చింది. ఎన్నికల భద్రతపై ప్రజలకు పూర్తి పారదర్శకత కల్పించడమే ఈ చర్య లక్ష్యమని వైట్ హౌస్ తెలిపింది.

### ఎన్నికల ప్రభావం.. జోక్యం మధ్య తేడా

వైట్ హౌస్ విడుదల చేసిన మరో పత్రంలో "ఎలక్షన్ ఇన్‌ఫ్లుయెన్స్", "ఎలక్షన్ ఇంటర్‌ఫెరెన్స్" మధ్య స్పష్టమైన తేడాను వివరించింది. విదేశీ ప్రభుత్వాలు లేదా వాటి




తరఫున పనిచేసే సంస్థలు అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, ఓటర్లు లేదా ఎన్నికల ప్రక్రియపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావం చూపే చర్యలను "ఎలక్షన్ ఇన్‌ఫ్లుయెన్స్"గా నిర్వచించింది.

అయితే ఓటర్ల నమోదు వ్యవస్థ, బ్యాలెట్‌ల నమోదు, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి ఎన్నికల సాంకేతిక వ్యవస్థల ను లక్ష్యంగా చేసుకునే చర్యలను "ఎలక్షన్ ఇంటర్‌ఫెరెన్స్"గా పేర్కొంది. ఓటర్ల రిజిస్ట్రేషన్ డేటాను లక్ష్యంగా చేసుకోవడం కూడా ఈ కోవలోకే వస్తుందని స్పష్టం చేసింది.

### 2022లోనే చైనా సైబర్ కార్యకలాపాల గుర్తింపు

వైట్‌హౌస్ వెల్లడించిన వివరాల ప్రకారం, 2022లో అమెరికా ఇంటెలిజెన్స్ సంస్థలు నిర్వహించిన విచారణలో చైనాకు చెందిన కంప్యూటర్ నెట్‌వర్క్ ఎక్స్‌ప్లోయిటేషన్ (CNE) గ్రూప్ వాణిజ్య వెబ్‌సైట్లలో నిల్వ ఉంచిన ఓటర్ల రిజిస్ట్రేషన్ సమాచారాన్ని సేకరించినట్లు గుర్తించారు. ఈ తరహా సైబర్ గ్రూపులు సాధార ణంగా ప్రజలకు అందుబాటులో లేని సమాచారాన్ని చోరీ చేయడానికి ప్రత్యేక సైబర్ దాడులు నిర్వహిస్తాయని నివేదిక పేర్కొంది.

### ఓటర్లపై ఎలాంటి ప్రభావం ఉండొచ్చు?

డీక్లాసిఫైడ్ పత్రాల ప్రకారం, విదేశీ శత్రు దేశాల చేతికి ఓటర్ల రిజిస్ట్రేషన్ డేటా చేరితే అనేక ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉంది. అవసరమైతే రిజిస్ట్రేషన్ వివరాలను మార్చి కొంతమంది ఓటర్లను ఓటు వేయకుండా అడ్డుకోవడం, ఎన్నికల రోజు ఆలస్యాలు సృష్టించడం, తాత్కాలిక (ప్రొవిజనల్) బ్యాలెట్‌లను ఉపయోగించాల్సిన పరిస్థితి కల్పించడం వంటి చర్యలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించింది. అలాగే ఆ డేటాను ఉపయోగించి నిర్దిష్ట వర్గాల ఓటర్లను లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం లేదా ఇతర ప్రభావిత చర్యలు చేపట్టే అవకాశం కూడా ఉందని పేర్కొంది.

### ట్రంప్ ప్రసంగానికి ఇంటెలిజెన్స్ సంస్థల సమన్వయం

2026 జూలై 16న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన చైనా ఎన్నికల జోక్యంపై ప్రసంగానికి ముందు అమెరికా ఇంటెలిజెన్స్ సంస్థలు, హోంల్యాండ్ సెక్యూరిటీ, ఎఫ్‌బీఐ, సీఐఏ, ఎన్ఎస్ఏ, వైట్ హౌస్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసినట్లు ఫ్యాక్ట్ షీట్ వెల్లడించింది. ట్రంప్ ప్రసంగంలో ఉపయోగించిన వాస్తవాలను సంబంధిత ఇంటెలిజెన్స్ సంస్థలు ధృవీకరించినట్లు కూడా పేర్కొంది. ఈ తాజా వెల్లడితో అమెరికా ఎన్నికల భద్రత, విదేశీ సైబర్ దాడులు, కీలక డేటా రక్షణ అంశాలపై మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చ మొదలైంది. ఎన్నికల వ్యవస్థలపై విదేశీ జోక్యాన్ని అరికట్టేందుకు మరింత కఠినమైన సైబర్ భద్రతా చర్యలు అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## టాయిలెట్స్ : మలబద్ధకం, పైల్స్ ముప్పు తగ్గుతుంది



ఇండియన్ టాయిలెట్‌ను క్రమం తప్పకుండా వాడటం ఆరోగ్యానికి ప్రయోజనకరం. పైల్స్ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గవచ్చని నిపుణులు చెబుతున్నారు. మలవిసర్జన సమయంలో అనవసర ఒత్తిడి తగ్గుతుంది.

# మోదీకి పాకిస్తాన్ ఆహ్వానం

- పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ఎస్‌సీవో సమావేశం
- తప్పనిసరి ఆహ్వానం
- ఉగ్రదేశానికి వెళ్తారా మరి?

**ముద్ర డెస్క్ :** షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) వేదికపై భారత్–పాకిస్తాన్ సంబంధాలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. త్వరలో పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరగనున్న ఎస్‌సీవో సమ్మిట్‌కు ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానిస్తామని పాకిస్తాన్ అధికారికంగా స్పష్టం చేసింది. ద్వైపాక్షిక ఉద్రిక్తతల మధ్య బహుపక్ష వేదికపై మోదీ ఎలా వ్యవహరిస్తారు అనేది ఆసక్తికరం.

**తప్పనిసరి ఆహ్వానం**

పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పినట్లు, సభ్య దేశాల అన్ని నాయకులకు ఆహ్వానం పంపడం అతిథి దేశం విధి. చైనా, రష్యా, భారత్, పాకిస్తాన్ సహా పది దేశాలు ఉన్న ఈ సంస్థలో అన్ని సభ్యులను సమానంగా చూడాలని నిబంధనలు ఉన్నాయి. కాబట్టి భారత్‌ను మినహాయించడం సాధ్యం కాదు. 2027లో ఇస్లామాబాద్‌లో ఈ సమ్మిట్ జరుగుతుంది. పాకిస్తాన్ 2026, సెప్టెంబర్‌లో ఎస్‌సీవో అధ్యక్షత చేపట్టనుంది.

**ఉగ్ర దేశానికి మోదీ వెళ్తారా?**

ఎస్‌సీవో సమావేశానికి పాకిస్తాన్ తన దౌత్య బాధ్యతను నిర్వర్తిస్తున్నట్లు చూపుతుంది. అదే సమయంలో ప్రాంతీయ సహకారం, ఆర్థిక అనుసంధానం, భద్రతా సమస్యలపై చర్చలకు అవకాశం కల్పిస్తుంది. అయితే భారత్–పాక్ మధ్య ప్రధాన సమస్య సరిహద్దు ఉగ్రవాదం. ఇది [3]రిష్కారం కాకుండా మోదీ పాకిస్తాన్ వెళ్లే అవకాశం లేదు. ఇప్పటికే పహల్గాం దాడి తర్వాత 1960 నాటి సిందూ జలాల ఒప్పందాన్నే మోదీ హోల్డ్‌లో పెట్టారు. ఈ నేపథ్యంలో ఎస్‌సీవో సమావేశానికి మోదీ వెళ్లడం కలే.



పాక్ ప్రకటన దౌత్యపరమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఇది సంబంధాల్లో పెద్ద మలుపు కాకపోయినా, బహుపక్ష వేదికల్లో నిరంతర సంభాషణ కొనసాగుతుందని సూచిస్తోంది. భారత్ ఎలా స్పందిస్తుందో, మోదీ స్థాయిలో హాజరవుతారా అనేది విషయంపై రాబోయే రోజుల్లో స్పష్టత వస్తుంది.

## కాంగ్రెస్ వరద కాలువలతోనే ఎల్లంపల్లికి జలకళ

- బీఆర్ఎస్ అబద్ధాలన్నీ కొట్టుకుపోయాయి"
- కరువును కోరుకోవడం ప్రతిపక్ష ధోరణి కాదు...
- రైతు సంతోషాన్ని చూసి బాధపడటం దురదృష్టకరం
- శ్రీపాద ఎల్లంపల్లి నిండిపోవడం కాంగ్రెస్ దూరదృష్టికి నిదర్శనం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**ముద్ర, హైదరాబాద్ :** శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద జలాలతో పూర్తిస్థాయిలో నిండిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వాల దూరదృష్టికి, శాస్త్రీయ ప్రణాళికలకు నిదర్శనమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఎలాంటి ఎత్తిపోతల అవసరం లేకుండానే కాంగ్రెస్ హయాంలో నిర్మించిన గ్రావిటీ ఆధారిత వరద కాలువల ద్వారా నీరు ఎల్లంపల్లికి చేరిందని పేర్కొన్నారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు సంవత్సరాలుగా ప్రజలను నమ్మించేందుకు చేసిన ఆరోపణలు పూర్తిగా తేలిపోయాయని విమర్శించారు.

శుక్రవారం సీఎల్పీ మీడియా సెంటర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. భారీ వర్షాల కారణంగా శ్రీపాద ఎల్లంపల్లి జలాశయం పూర్తిగా నిండిపోయిందని, అక్కడి నుంచి మిడ్ మానేరు, లోయర్ మానేరు తదితర రిజర్వాయర్లకు నీటి విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన వరద కాలువల వల్లే ఈరోజు ఎలాంటి పంపింగ్ లేకుండానే నీరు సహజసిద్ధంగా ఎల్లంపల్లికి చేరిందని తెలిపారు.

కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద మోటార్లు ఆన్ చేయాలని బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేశారని, కానీ ఒక్క మోటార్ కూడా అవసరం లేకుండానే జలాశయం నిండిపోవడంతో వారి వాదనలు పూర్తిగా తప్పని తేలిపోయిందన్నారు. "మా వల్లే నీళ్లు వచ్చాయి" అంటూ గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ నాయకులకు ప్రకృతే సమాధానం చెప్పిందని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు నెల రోజుల్లో నీటిని ఎత్తిపోస్తానని చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు.

ప్రతిపక్షంగా ప్రజల సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాల్సిన బీఆర్ఎస్, రాష్ట్రంలో కరువు రావాలని కోరుకోవడం దురదృష్టకరమని మంత్రి విమర్శించారు. రైతులు సంతోషంగా నాట్లు వేస్తుంటే ఓర్వలేకపోవడం, మంచి వర్షాలు పడితే బాధపడటం బీఆర్ఎస్ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం, సాగునీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రాష్ట్రంలో సమృద్ధిగా కురుస్తున్న వర్షాలతో ఉత్తర తెలంగాణలో ఈ ఏడాది విస్తారంగా సాగు జరుగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల తీర్పును గౌరవించి బీఆర్ఎస్ బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

## ఎం.డి. ఇస్మాయిల్ న్యాయవాదులకు చేసిన సేవలు మరువలేనివి

– బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు,
AILU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పార్థసారథి



**ముద్ర, భువనగిరి :** దివంగత అడ్వకేట్ ఎం.డి. ఇస్మాయిల్ మూడవ వర్ధంతి సందర్భంగా భువనగిరి బార్ అసోసియేషన్ హాలులో స్మారక సభతో పాటు "ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ – సైబర్ క్రైమ్స్" అంశంపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ కౌన్సిల్ సభ్యులు మందడపు శ్రీనివాసరావు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (AILU) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పార్థసారథి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎం.డి. ఇస్మాయిల్ న్యాయవాదుల హక్కులు, సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేయడంతో పాటు పేదలకు న్యాయం అందించడంలో విశేష సేవలు అందించిన గొప్ప న్యాయవాదిగా గుర్తింపు పొందారని కొనియాడారు. AILU రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి న్యాయవాదికి డెత్ బెనిఫిట్, హెల్త్ కార్డులు అందించడంతో పాటు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల స్టైఫండ్ మంజూరు చేయాలని కోరారు. అలాగే మహిళా న్యాయవాదుల సంక్షేమానికి సంబంధించి విశాఖ కమిటీ చేసిన సిఫార్సులను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొని ఎం.డి. ఇస్మాయిల్ గారి సేవలను స్మరించుకుని ఘనంగా నివాళులర్పించారు.

## పెట్టుబడులకు ఆహ్వానం

**సీఐఐ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి**

**ముద్ర, హైదరాబాద్ :** హైదరాబాద్ లో జరిగిన సీఐఐ ప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను పెట్టుబడులకు అత్యంత సురక్షితమైన, అనుకూలమైన రాష్ట్రంగా అభివర్ణించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు ప్రభుత్వం పూర్తి రక్షణ, అవసరమైన అన్ని ప్రోత్సాహకాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. 2037 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి చేర్చడమే లక్ష్యమన్నారు. CORE, PURE, RARE అభివృద్ధి నమూనాతో సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగాలను సమన్వయంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్కిల్స్ యూనివర్సిటీ, ఫ్యూచర్ సిటీ, డేటా సెంటర్లు, పరిశ్రమల క్లస్టర్లతో తెలంగాణను ప్రపంచ స్థాయి పెట్టుబడి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొంటూ "Think Global... Invest Glocal.. తెలంగాణకు రండి.. పెట్టుబడులు పెట్టండి" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు.

**డీఏపీ కేటాయించాలని కేంద్రానికి**

## మంత్రి తుమ్మల లేఖ

**ముద్ర, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాశారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు చెరో 0.50 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం వరి నాట్లు వేగంగా సాగుతుండటంతో డీఏపీ అవసరం పెరిగిందని, రాష్ట్రంలో నిల్వలు కేవలం 0.20 లక్షల మెట్రిక్ టన్నులకు మాత్రమే పరిమితమయ్యాయని లేఖలో పేర్కొన్నారు.

## ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు సన్నద్ధం అవుతోన్న తెలంగాణ

**రాష్ట్ర క్రీడా సంఘాలతో వ్యూహాత్మక సమావేశాలు ప్రారంభించిన స్పోర్ట్స్ అథారిటీ**



ముద్ర, హైదరాబాద్: ఖేలో ఇండియా యూత్ గేమ్స్ (కేఐవైజీ) నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధమవుతున్న నేపథ్యంలో, రాష్ట్ర క్రీడాకారులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర క్రీడా సంఘాలతో వ్యూహాత్మక సమావేశాల శ్రేణిని ప్రారంభించింది. స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎ. సోనిబాలా దేవి, ఐఎఫ్ఎస్ అధ్యక్షతన జరిగిన తొలి సమావేశంలో అథ్లెటిక్స్, సైక్లింగ్, ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, బ్యాడ్మింటన్, మల్లఖంబ్, గట్కా, కలరిపయట్టు తదితర రాష్ట్ర క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి పతకాల సాధనకు అవకాశమున్న ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి శాస్త్రీయ విధానంలో శిక్షణ అందించే కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా డా. ఎ. సోనిబాలా దేవి మాట్లాడుతూ, ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో స్వరాష్ట్రంలోనే తెలంగాణ క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను గుర్తించి, వారికి వ్యవస్థీకృత శిక్షణ అందించేందుకు ఎస్ఏటీజీ కట్టుబడి ఉందన్నారు.

ఈ ప్రక్రియలో భాగంగా మిగిలిన రాష్ట్ర క్రీడా సంఘాలతోనూ దశలవారీగా సమావేశాలు నిర్వహించి సన్నాహాలను మరింత వేగవంతం చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో ఎ డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, శ్రీనివాస్, అశోక్, పి ఆర్ ఓ సురేష్ కాలేరు, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి, ప్రతినిధి ప్రవీణ్‌తో పాటు వివిధ రాష్ట్ర క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 'సర్' గడువు పొడిగింపు

**ఆగస్టు 10 వరకు పొడిగింపు.**

**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ గడువును మరోసారి పొడిగించారు. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించారు. ఆగస్టు 3న ముగియాల్సిన గడువును 10వ తేదీ వరకు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ గడువు జులై 24 వరకే ఉండగా ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా ఆ తేదీని ఆగస్టు 10కి మార్పు చేశారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని ఈసీఐ తెలిపింది. హైదరాబాద్ జిల్లాలో 56.31 శాతం, రంగారెడ్డిలో 63.43, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37 శాతం పూర్తయినట్లు పేర్కొంది.

## అందుబాటులోకి 'ఫ్యామిలీ సర్టిఫికెట్

**తహశీల్దార్, మీ సేవా కేంద్రాల్లో ఫ్యామిలీ సర్టిఫికెట్**
**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ముద్ర, హైదరాబాద్ :** రాష్ట్రంలో ఉన్న పౌరులు, పౌరులు, వారి కుటుంబ సభ్యుల వివరాలు ఏ సంస్థ, ఏ వ్యవస్థ అడిగినా అందివ్వటానికి ఉపయోగపడేవిధంగా ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం ఈ 'ఫ్యామిలీ సర్టిఫికెట్ ని అందిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం నాడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆర్ అవగాహన సదస్సులో ఆయన మట్లాడారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీమ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేషన్ కార్డు పొందుతూ తద్వారా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే సరుకులు, ఆరోగ్యశ్రీ, సన్నబియ్యం ఇతరత్రా పథకాలను రాష్ట్ర ప్రజలు పొందుతున్నారు. ఇలా ప్రభుత్వ పథకానలు పొందుతూ.. రాష్ట్ర కుటుంబ సభ్యులుగా ఉన్నటువంటి వివరాలకు సంబంధించిన సమాచారాన్ని తహశీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచింది.

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ కుటుంబమైనా వారికి సంబంధించిన సమాచారం, కుటుంబ సభ్యుల సమాచారం కావాలనుకుంటే తహశీల్దార్ ఆఫీస్, మీసేవ కేంద్రానికి వెళ్లి ఈ 'ఫ్యామిలీ సర్టిఫికెట్' పొందవచ్చని ఆయన చెప్పారు. దీనివల్ల ఎవరైనా ఈ రాష్ట్రంలో ఏ వ్యవస్థలైనా, ఏ సంస్థలైనా మీ కుటుంబ వివరాలకు సంబంధించి ఎవరైనా అడిగితే ఆ వ్యవస్థలకు, ప్రభుత్వ సంస్థలకు, ఈ సమాచారం ఇవ్వటానికి ఉపయోగకరంగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## తెలంగాణ రక్షణ సేనను

# గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలి

- కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ.

**ముద్ర, కరీంనగర్ :** తెలంగాణ రక్షణ సేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఇటీవల కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా లింగంపల్లి నాగరాజు, కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా అంకం శివరాణి నియమితులైన సందర్భంగా వారు జిల్లా పార్టీ బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్‌తో కలిసి పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కవిత జిల్లా నాయకులతో నిర్వహించిన సమావేశంలో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామ కమిటీల నిర్మాణంతో పాటు ప్రతి మండలంలో పార్టీ జెండా గద్దెల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. సామాజిక తెలంగాణే పార్టీ లక్ష్యమని పేర్కొంటూ నూతనంగా నియమితులైన ఇన్‌చార్జ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోమానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చిన్నమల్ల చైతన్య, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్, బుడిగె పర్షారం గౌడ్, బండమీద అంజయ్య, చంటి శ్రీనివాస్, మ్యాక వినోద్, బాసవేణి రాజేందర్ ముదిరాజ్, పూసాల పవన్, చింతిరెడ్డి జయపాల్ రెడ్డి, మహిళ నాయకురాలు పిన్నింటి సంగీత రెడ్డి, ఎం.డి సల్మా, జంగా అపర్ణ, అతహర్, కొలిపాక గౌతమి, పొన్నం శిరీష, పల్లె శారద తదితరులు ఉన్నారు.




## ఆయిల్ పామ్ కంపెనీలకు మంత్రి తుమ్మల అల్టిమేటం..

**లక్ష్యాలు చేరకపోతే కఠిన చర్యలు**



**ముద్ర, హైదరాబాద్ :** తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణలో నిర్లక్ష్యం సహించబోమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన 85 వేల ఎకరాల లక్ష్యానికి ఇప్పటివరకు కేవలం 17,090 ఎకరాల్లో మాత్రమే సాగు నమోదవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. లక్ష్య సాధనలో విఫలమవుతున్న కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

సచివాలయంలో ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ కొన్ని కంపెనీల పనితీరులో మార్పు కనిపించడం లేదన్నారు. అవసరమైతే పనితీరు లేని కంపెనీలను తొలగించి, మెరుగైన సంస్థలకు జిల్లాల బాధ్యతలు అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంస్థ ఆయిల్ ఫెడ్‌కూ ఎలాంటి మినహాయింపు ఉండదని హెచ్చరించారు.

రైతులకు మొక్కల కొరత రాకుండా అవసరమైతే ఇతర కంపెనీల నుంచి కొనుగోలు చేసి వెంటనే అందించాలని, క్షేత్రస్థాయిలో సాంకేతిక సహాయం అందించాలని ఆదేశించారు. అలాగే నిర్మాణంలో ఉన్న ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్లను నిర్ణీత గడువులో పూర్తి చేసి రైతులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

## ఆగస్టు చివరి వారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ముద్ర,హైదరాబాద్ : హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మక ఇందిరమ్మ టవర్స్ పథకం కింద తొలి విడత గృహ నిర్మాణ పనులను ఆగస్టు చివరి వారంలో ప్రారంభించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో 8,000 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు కూడా పూర్తయిందన్నారు.

దరఖాస్తులకు ఆగస్టు 10 చివరి తేదీగా నిర్ణయించిన ప్రభుత్వం, నివాస ధృవీకరణకు ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ వంటి పత్రాలను కూడా అంగీకరిస్తామని స్పష్టం చేసింది. అర్హత రాకపోతే రూ.10 వేల ఈఎండీని 100 శాతం తిరిగి చెల్లిస్తామని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
www.mudranews.in
@mudranews
mudratv
శనివారం 1.08.2026



నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com

## తల్లి పాలు - ఆరోగ్య సిరులు



(ప్రపంచ తల్లిపాల వారం: ఆగస్టు 1 నుండి 7 సందర్భంగా)

ప్రకృతిలో ఎంతో పవిత్రమైంది మాతృత్వం. తల్లి లేకుండా సృష్టి లేదు. ఐతే సహజంగా చిన్నారులకు పుట్టినించి పోషకాలతో కూడిన ఆహారాన్ని తల్లినుంచే లభించేలా చూస్తూ స్తన్యం ఏర్పాటు చేయటం ప్రకృతి ఇచ్చిన వరం. తల్లి పాల ప్రాశస్త్యం చిన్నారుల జీవితాల్లో ఎంతో ఉంది. పుట్టిన వెంటనే తల్లి ఇచ్చే స్తన్యం ఆ చిన్నారి భావి జీవితం గడిపేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పుట్టిన తొలి గంటలోపే తల్లి చిన్నారికి పాలివ్వటం ఎంతో ప్రధానమని వైద్యులు చెబుతున్నారు. పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే పచ్చని, చిక్కని పాలను ముర్రు పాలు అంటారు. ఐతే గతంలో ఈ ముర్రుపాల ప్రాధాన్యత తెలియక గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేని మహిళలు ఈ ముర్రు పాలు మంచివి కావని, పిల్లలకు ఇవ్వవద్దని సూచించడం, వీటిని పిండి అవతల పారబోయటం జరిగేది. ఇది ఒక అపోహ మాత్రమే. ఇలా చేయటంవల్ల అత్యంత విలువైన రోగనిరోధక శక్తి లేకుండా పోతుంది. ఈ పాలు కేవలం కొద్ది మొత్తంలోనే విడుదలైనా భావి జీవితాన్ని ఆరోగ్యవంతం చేసేందుకు అమృతం వంటివని వైద్యులు పేర్కొంటున్నారు. ముర్రు పాలు రంగు వేరుగా ఉన్నా వీటిని తాగిన పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని పరిశోధనలు స్పష్టం చేశాయి. ఈ పాలల్లో యాంటి బాడీలు అత్యధికంగా ఉండటం వల్ల వైరస్, బాక్టీరియా ల ద్వారా సంక్రమించే పలు వ్యాధుల నుంచి పిల్లలను కాపాడే అవకాశం ఉంటుంది. టాక్సిన్స్ ను బయటకు పంపించి జీర్ణక్రియను మెరుగుపరచడానికి దోహదపడతాయి. ఆలాగే అపుడే పుట్టిన బిడ్డకు ఈ పాలు ఇవ్వటం వల్ల తల్లికి బిడ్డకి మధ్య సంబంధం బలపడుతుంది. తల్లిని గుర్తించే శక్తి పిల్లల్లో వస్తుంది. అలాగే ఇలా పాలివ్వడం వల్ల తల్లికి ఎక్కువ పాలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది. తల్లిపాల వల్ల పిల్లలకు సంపూర్ణ పోషకాహారం అందుతుంది. విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుంచి కాపాడతాయి. తల్లికి కూడా పాలివ్వడం వల్ల గర్భాశయం సాధారణ స్థాయికి త్వరితగతిన చేరుకుంటుంది. ప్రసవానంతర రక్తస్రావ ప్రమాదం తప్పుతుంది. గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ల నుండి కూడా తల్లి రక్షణ పొందుతుంది. పుట్టినప్పటి నుంచి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు తప్ప ఇతర బయటి ద్రవాలు ఇవ్వకుండా ఉంటే పిల్లలు ఆరోగ్యకరంగా ఎదుగుతారు. తల్లి పాల ప్రాధాన్యతను గుర్తించి ప్రభుత్వాలు ప్రతి ఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నాయి. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రసవానంతరం ముర్రు పాల ప్రాధాన్యతను వివరించటంతో పాటు ఇప్పటికే సమాజంలో ఉన్న అపోహలు తొలగించేందుకు కృషి చేస్తున్నాయి. ఇక 2026 సంవత్సరంలో " జీవితానికి స్థిరమైన ప్రారంభం కోసం తల్లిపాలు:పనిచేసే విధానాన్ని బలపరచండి" అనే థీమ్ తో ప్రభుత్వం మరోమారు ఈ వారోత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి.

- ఎస్.రాజేశ్వర రావు
నిర్మల్ , 900 000 2112

గ్రీస్లోని ఏథెన్స్ అక్రోపోలిస్లో ఉన్న ఎరెడ్డియాన్ ఆలయంలోని "పోర్చ్ ఆఫ్ ది మైడెన్స్" ప్రాచీన గ్రీకు శిల్పకళకు అద్భుతమైన ఉదాహరణ. 2,400 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ భాగంలో సాధారణ స్తంభాల సానంలో కేరియాటిడ్స్ అని పిలిచే ఆరు మహిళా విగ్రహాలను స్తంభాలుగా చెక్కారు. ఈ ప్రత్యేక నిర్మాణం ప్రాచీన గ్రీకు కళా నైపుణ్యాన్ని, ఇంజినీరింగ్ ప్రతిభను ప్రతిబింబిస్తుంది.



# భారత్ లో తగ్గిపోయిన సంతానోత్పత్తి రేటు

భారతదేశంలో సంతానోత్పత్తి రేటు మొత్తం 2.1 నుంచి 1.9కి పడిపోవడం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. స్థిరమైన జనాభా కొనసాగడానికి అవసరమైన "రిప్లేస్‌మెంట్ లెవల్" కంటే ఈ సంఖ్య తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో దేశ జనాభా నిర్మాణంపై దీని ప్రభావం ఎలా ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ గణాంకాన్ని కేవలం ప్రజలు పిల్లలను కనడం తగ్గించారు అనే కోణంలో చూడకూడని నిపుణులు చెప్తున్నారు. వారి అభిప్రాయం ప్రకారం.. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గడం వెనుక ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సంబంధిత అనేక కారణాలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రజలు కోరుకునే కుటుంబం, వాస్తవంగా వారికి ఉన్న పిల్లల సంఖ్య మధ్య కూడా గణనీయమైన వ్యత్యాసం కనిపిస్తోందని తెలిపారు..

### సంతానోత్పత్తి రేటు అంటే..

ఒక మహిళ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందో తెలిపే సూచికను మొత్తం సంతానోత్పత్తి రేటు అంటారు. సాధారణంగా ఒక దేశ జనాభా స్థిరంగా ఉండాలంటే ఈ రేటు 2.1గా ఉండాలని జనాభా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఇది 1.9కు చేరింది.

### గణాంకాలు ఒకటి.. వాస్తవంలో మరోటి

TFRలో పుట్టిన ప్రతి శిశువు లెక్కలోకి వస్తాడు. ఆ గర్భం ప్రణాళికాబద్ధంగా వచ్చిన దా? అవాంఛితమా? లేక కొడుకు కావాలనే ఆశతో మరోసారి గర్భం దాల్చారా? అనే అంశాలు ఇందులో ప్రతిబింబించవు. అందుకే జనాభా నిపుణులు "కోరుకున్న సంతానోత్పత్తి రేటు" ను కూడా పరిశీలిస్తారు. ఈ లెక్కల ప్రకారం భారతీయ మహిళలు సగటున 1.6 మంది పిల్లలను మాత్రమే కోరుకుంటున్నారు. కానీ వాస్తవంలో చూస్తే ఇద్దరు పిల్లలకు జన్మనిస్తున్నారు. అంటే ఒక్కో మహిళకు సగటున 0.4 మంది పిల్లలు ఆమె అసలు ప్రణాళికలో లేనివారై ఉండే అవకాశం ఉందని రిపోర్ట్స్ వెల్లడిస్తున్నాయి.

### వ్యత్యాసానికి ప్రధాన కారణం

సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నప్పటికీ.. అవాంఛిత గర్భాలు పూర్తిగా తగ్గలేదు. దీనికి కుటుంబ నియంత్రణ సాధనాల వినియోగంలో లోపాలు, గర్భనిరోధక పద్ధతులపై అవగాహన లేకపోవడం, కొడుకు కావాలనే సామాజిక ఒత్తిడి, మహిళలకు కుటుంబ నిర్ణయాల్లో పూర్తి స్వేచ్ఛ లేకపోవడం, పిల్లల మధ్య సరైన విరామం కోసం ఆధునిక గర్భనిరోధక పద్ధతులు తక్కువగా ఉపయోగించడం వంటివి కారణాలుగా ఉంటున్నాయి.

### యువత ఎంత మంది పిల్లలు కావాలనుకుంటున్నారు?

ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (UNFPA) నిర్వహించిన సర్వే ప్రకారం.. యువతలో కుటుంబం ఏర్పాటు చేయాలనే ఆసక్తి ఇంకా బలంగానే ఉంది. అయితే వారికి ఎదురవుతున్న ఆర్థిక పరిస్థితులు ఆ నిర్ణయాన్ని వాయిదా వేయిస్తున్నాయట. చాలామంది భవిష్యత్తుపై ఆశావహంగా ఉన్నారని.. కానీ దాదాపు సగం మంది ఆర్థిక అస్థిరత, ఉద్యోగ భద్రత, పెరుగుతున్న జీవన వ్యయం గురించి తీవ్ర ఆందోళనతో ఉన్నట్లు వ్యక్తం చేశారు.

57 శాతం మంది ఇల్లు, డబ్బు లేకపోవడం పెళ్లికి ప్రధాన అడ్డంకిగా పేర్కొన్నారు. 81 శాతం మంది ఆర్థిక స్థిరత్వం లేకుండా కుటుంబ జీవితాన్ని ప్రారంభించడం కష్టమని అభిప్రాయపడ్డారు. అంటే పిల్లలను కనాలనే కోరిక లేకపోవడం కాదు, పరిస్థితులు అనుకూలించకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

భారతదేశంలో సంతానోత్పత్తి రేటు మొత్తం 2.1 నుంచి 1.9కి పడిపోవడం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. స్థిరమైన జనాభా కొనసాగడానికి అవసరమైన "రిప్లేస్‌మెంట్ లెవల్" కంటే ఈ సంఖ్య తక్కువగా ఉండటంతో భవిష్యత్తులో దేశ జనాభా నిర్మాణంపై దీని ప్రభావం ఎలా ఉంటుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

గణాంకాలు ఒకటి.. వాస్తవంలో మరోటి

TFRలో పుట్టిన ప్రతి శిశువు లెక్కలోకి వస్తాడు. ఆ గర్భం ప్రణాళికాబద్ధంగా వచ్చినదా? అవాంఛితమా? లేక కొడుకు కావాలనే ఆశతో మరోసారి గర్భం దాల్చారా? అనే అంశాలు ఇందులో ప్రతిబింబించవు. అందుకే జనాభా నిపుణులు "కోరుకున్న సంతానోత్పత్తి రేటు" (Wanted Fertility Rate)ను కూడా పరిశీలిస్తారు. ఈ లెక్కల ప్రకారం భారతీయ మహిళలు సగటున 1.6 మంది పిల్లలను మాత్రమే కోరుకుంటున్నారు. కానీ వాస్తవంలో చూస్తే ఇద్దరు పిల్లలకు జన్మనిస్తున్నారు. అంటే ఒక్కో మహిళకు సగటున 0.4 మంది పిల్లలు ఆమె అసలు ప్రణాళికలో లేనివారై ఉండే అవకాశం ఉందని రిపోర్ట్స్ వెల్లడిస్తున్నాయి.

వ్యత్యాసానికి ప్రధాన కారణం

సంతానోత్పత్తి రేటు తగ్గుతున్నప్పటికీ.. అవాంఛిత గర్భాలు పూర్తిగా తగ్గలేదు. దీనికి కుటుంబ నియంత్రణ సాధనాల వినియోగంలో లోపాలు, గర్భనిరోధక పద్ధతులపై అవగాహన లేకపోవడం, కొడుకు కావాలనే సామాజిక ఒత్తిడి, మహిళలకు కుటుంబ నిర్ణయాల్లో పూర్తి స్వేచ్ఛ లేకపోవడం, పిల్లల మధ్య సరైన విరామం కోసం ఆధునిక గర్భనిరోధక పద్ధతులు తక్కువగా ఉపయోగించడం వంటివి కారణాలుగా ఉంటున్నాయి.

యువత ఎంత మంది పిల్లలు కావాలనుకుంటున్నారు?

ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (UNFPA) నిర్వహించిన సర్వే ప్రకారం.. యువతలో కుటుంబం ఏర్పాటు చేయాలనే ఆసక్తి ఇంకా బలంగానే ఉంది. అయితే వారికి ఎదురవుతున్న ఆర్థిక పరిస్థితులు ఆ నిర్ణయాన్ని వాయిదా వేయిస్తున్నాయట. చాలామంది భవిష్యత్తుపై ఆశావహంగా ఉన్నారని.. కానీ దాదాపు సగం మంది ఆర్థిక అస్థిరత, ఉద్యోగ భద్రత, పెరుగుతున్న జీవన వ్యయం గురించి తీవ్ర ఆందోళనతో ఉన్నట్లు వ్యక్తం చేశారు.

57 శాతం మంది ఇల్లు, డబ్బు లేకపోవడం పెళ్లికి ప్రధాన అడ్డంకిగా పేర్కొన్నారు. 81 శాతం మంది ఆర్థిక స్థిరత్వం లేకుండా కుటుంబ జీవితాన్ని ప్రారంభించడం కష్టమని అభిప్రాయపడ్డారు. అంటే పిల్లలను కనాలనే కోరిక లేకపోవడం కాదు, పరిస్థితులు అనుకూలించకపోవడమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది.



### ప్రత్యేకంగా కనిపిస్తున్న మరో ధోరణి

అభివృద్ధి చెందిన దేశాల్లో వివాహాలు ఆలస్యంగా జరుగుతుండటంతో సంతానోత్పత్తి రేటు తగ్గుతోంది. కానీ భారతదేశంలో పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. ఇక్కడ ఎక్కువ మంది మహిళలు చిన్న వయసులోనే వివాహం చేసుకుంటున్నారు. తొలి బిడ్డ కూడా చిన్న వయసులోనే పుడుతున్నారు. అనంతరం ఒకటి లేదా రెండు పిల్లల తర్వాత కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకోవడం సాధారణంగా కనిపిస్తోంది. ఈ విధానం వల్లే మొత్తం సంతానోత్పత్తి రేటు వేగంగా తగ్గిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### భవిష్యత్తులో దీని ప్రభావం ఎలా ఉంటుంది?

సంతానోత్పత్తి రేటు చాలా కాలం పాటు 2.1 కంటే తక్కువగానే కొనసాగితే కొన్ని దీర్ఘకాలిక ప్రభావాలు కనిపించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అవేంటంటే.. వృద్ధుల జనాభా శాతం పెరగడం, పనిచేసే యువ జనాభా తగ్గడం, పెన్షన్, ఆరోగ్య వ్యవస్థలపై అధిక భారం పడడం, ఆర్థిక వృద్ధి మందగించే అవకాశం, నైపుణ్యం కలిగిన శ్రామికుల కొరత ఏర్పడడం వంటివి ఉంటాయి. అయితే ఈ ప్రభావాలు ఒక్కసారిగా కనిపించవు. ఇవి దశాబ్దాల కాలంలో క్రమంగా ఏర్పడే మార్పులు.

### సంతానోత్పత్తి రేటు (TFR) అంటే..

**ఒక మహిళ తన జీవితకాలంలో సగటున ఎంతమంది పిల్లలకు జన్మనిస్తుందో తెలిపే సూచికను మొత్తం సంతానోత్పత్తి రేటు (TFR) అంటారు. సాధారణంగా ఒక దేశ జనాభా స్థిరంగా ఉండాలంటే ఈ రేటు 2.1గా ఉండాలని జనాభా శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఇది 1.9కు చేరింది. ఈ గణాంకాన్ని కేవలం ప్రజలు పిల్లలను కనడం తగ్గించారు అనే కోణంలో చూడకూడని నిపుణులు చెప్తున్నారు. వారి అభిప్రాయం ప్రకారం.. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గడం వెనుక ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సంబంధిత అనేక కారణాలు ఉన్నాయి. అంతేకాకుండా ప్రజలు కోరుకునే కుటుంబం, వాస్తవంగా వారికి ఉన్న పిల్లల సంఖ్య మధ్య కూడా గణనీయమైన వ్యత్యాసం కనిపిస్తోందని తెలిపారు.**

### నిపుణులు ఏమంటున్నారంటే..

జనాభా తగ్గుదలను కేవలం కుటుంబ విలువలు మారిపోయాయి అనే కోణంలో చూడడం సరైంది కాదని నిపుణులు చెబుతున్నారు. యువత కుటుంబాలను ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నప్పటికీ.. ఉద్యోగ భద్రత, ఆదాయం, గృహ వ్యయం, పిల్లల పెంపకం ఖర్చులు వంటి అంశాలు వారి నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నాయని విశ్లేషిస్తున్నారు. మరోవైపు అవాంఛిత గర్భాలను పూర్తిగా నివారించేందుకు నాణ్యమైన కుటుంబ నియంత్రణ సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

ఒకవైపు కొందరు దంపతులు కోరుకున్నంత మంది పిల్లలను కనలేకపోతుంటే, మరోవైపు కొందరు మహిళలు అవాంఛిత గర్భాలను నివారించలేకపోతున్నారు. అందువల్ల జనాభా విధానాల్లో సంఖ్యలకంటే ప్రజల అవసరాలు, ఎంపికలు, జీవన నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడం భవిష్యత్తులో మరింత కీలకంగా మారనుంది.

# ప్రజల మనిషి.. స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి

### నిరాడంబర నాయకత్వానికి, నిక్కచ్చితనానికి చిరునామా

స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి మరణం తెలంగాణ రాజకీయాలకు, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు తీరని లోటు. పదవిని అధికారం కోసం కాకుండా ప్రజాసేవకు సాధనంగా భావించిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, ప్రజల మధ్యే ఉంటూ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారు. ఆయన జీవితం ఒక ప్రజా నాయకుడు ఎలా ఉండాలనే దానికి ఆదర్శంగా నిలుస్తుంది.

### బాల్యం – ప్రజల మధ్య పెరిగిన వ్యక్తిత్వం

గ్రామీణ వాతావరణంలో పెరిగిన పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి చిన్నప్పటి నుంచే ప్రజల కష్టసుఖాలపై అవగాహన ఏర్పడింది. రైతులు, కూలీలు, పేదల జీవితాలను దగ్గరగా చూసిన ఆయనలో సేవాభావం చిన్న వయస్సులోనే పెరిగింది. సరళత, నిజాయితీ, మానవీయ విలువలు ఆయన వ్యక్తిత్వానికి పునాది అయ్యాయి.

### విద్య – సామాజిక చైతన్యానికి బాట

విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై ఆసక్తి చూపిన ఆయన, ప్రజా సమస్యలపై స్పందించే స్వభావాన్ని అలవర్చుకున్నారు. విద్యతో పాటు సమాజంపై అవగాహన పెంచుకుంటూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకున్నారు.

### రాజకీయ ప్రవేశం

ప్రజాసేవ చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆయన, నల్లబెల్లి జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికై ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. జిల్లా పరిషత్‌లో ప్రజల సమస్యలను ధైర్యంగా ప్రస్తావిస్తూ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు. అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి పనిచేశారు.

### తెలంగాణ ఉద్యమంలో పాత్ర

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో టీఆర్ఎస్ పార్టీలో చేరి ఉద్యమానికి తన వంతు సేవ అందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పార్టీని గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు విశేషంగా కృషి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం నిర్వహించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

### ఎమ్మెల్యేగా ప్రజాసేవ

నర్సంపేట శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అభివృద్ధినే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. రహదారులు, తాగునీరు, సాగునీటి వసతులు, విద్య, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించేందుకు కృషి చేశారు. ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నించేవారు.

### ప్రజాసేవ – పదవికి అతీతమైన ప్రయాణం

పదవిలో ఉన్నా, లేకపోయినా ప్రజలకు అందుబాటులో ఉండటం ఆయన ప్రత్యేకత. ఓటమిని కూడా హుందాగా స్వీకరించి ప్రజలతో అనుబంధాన్ని కొనసాగించారు. రాజకీయ ప్రత్యర్థులను కూడా గౌరవించడం, కార్యకర్తలను ఆప్యాయంగా ఆదరించడం, స్నేహితులను మరచిపోకపోవడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం.

### వ్యక్తిత్వం – నిక్కచ్చితనానికి నిలువెత్తు రూపం

పెద్ది సుదర్శన్ రెడ్డి గారు నిక్కచ్చిగా మాట్లాడే నాయకుడు. ఎలాంటి ఆడంబరాలకు దూరంగా ఉండేవారు. స్నేహాన్ని ఎంతో విలువైనదిగా భావించేవారు. కార్యకర్తలు, పాత్రికేయులు, ప్రజలు అనే తేడా లేకుండా అందరినీ ఆప్యాయంగా పలకరించేవారు. ఆయనను ఒకసారి కలిసిన వారు ఆయన సరళతను, మానవత్వాన్ని ఎప్పటికీ మరచిపోలేరు.

### చివరి రోజులు – ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం

రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు, కొన్ని పరాజయాలు ఎదురైనా ఆయన ప్రజలతో అనుబంధాన్ని ఎప్పుడూ కోల్పోలేదు. చివరి వరకు ప్రజల సమస్యలపై ఆసక్తి చూపుతూ, తన అనుభవాలను పంచుకుంటూ గడిపారు. ఆయన మరణం ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో ఒక శూన్యాన్ని మిగిల్చింది.

### నివాళి

పెద్ది సుదర్శన్ రెడ్డి గారు భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన చేసిన ప్రజాసేవ, తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్ర, ప్రజలతో ఏర్పరచుకున్న ఆత్మీయ అనుబంధం చిరస్థాయిగా నిలిచిపోతాయి. నిక్కచ్చితనం, నిరాడంబరత, సేవాభావం కలిగిన నాయకుడిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారు.



**వారి పవిత్ర ఆత్మకు భగవంతుడు శాశ్వత శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం.**

సమగ్ర సమాచార పత్రిక

ముద్ర

శనివారం 01.08.2026

www.mudranews.in | @mudranews




**టాయిలెట్స్ :**



కండరాలకు సహజ వ్యాయామంస్క్వాటింగ్ వల్ల కాళ్లు, తొడలు, తుంటి కండరాలు పనిచేస్తాయి.శరీరానికి తేలికపాటి వ్యాయామం చేసినట్లుగా ప్రయోజనం కలుగుతుంది.పొత్తికడుపు భాగంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

# కార్మికుల హక్కుల రక్షణకే తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్

**తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత**

**ముద్ర, హైదరాబాద్:** కార్మికుల హక్కుల పరిరక్షణ, ట్రేడ్ యూనియన్ల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ ట్రేడ్ యూనియన్ (టీఆర్టీయూ) ను కార్మిక లోకానికి అంకితం చేస్తున్నామని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. బంజారాహిల్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ లోగోను ఆవిష్కరించిన ఆమె, కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.కార్మికులకు అనుకూలమైన పార్టీగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకునే ప్రభుత్వాన్ని అందిస్తామని కవిత పేర్కొన్నారు. తమ పార్టీ లోగోలో ఒకవైపు పెన్ను, మరోవైపు పనిముట్టు ఉండటం ద్వారా అన్ని వర్గాల శ్రామికులకు అండగా నిలుస్తామనే సందేశాన్ని ఇస్తున్నామని చెప్పారు.దేశంలో లేబర్ చట్టాలు, ట్రేడ్ యూనియన్ల హక్కులను నిర్వీర్యం చేసే





ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. కార్మికుల హక్కులు రక్షించబడాలంటే ట్రేడ్ యూనియన్లు తప్పనిసరిగా ఉండాలని, ప్రజాస్వామ్యంలో శ్రమజీవులకు గౌరవం, భద్రత కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు.ప్రస్తుతం అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు కూడా తమ హక్కుల కోసం ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు ప్రస్తావిస్తే కేసులు పెట్టడం, బెదిరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటూ ప్రైవేట్ సంస్థలకు మార్గం చూపుతోందని ఆరోపించారు.1926 నుంచే ట్రేడ్ యూనియన్ చట్టాలు కార్మికులకు రక్షణ కల్పిస్తున్నాయని గుర్తు చేసిన ఆమె, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు కొత్త లేబర్ కోడ్‌ల ద్వారా కార్మిక హక్కులను బలహీనపరుస్తోందని అన్నారు. ఈ చట్టాలను అమలు చేయబోమని పశ్చిమ బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాలు ప్రకటించినట్లే తెలంగాణ ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కనీస వేతనాల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వంపై కవిత విమర్శలు చేశారు. మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి కనీస వేతనం రూ.20 వేలు ఉండాలని లేఖ రాసి, ఇప్పుడు ముఖ్యమంత్రిగా రూ.16 వేలే ప్రతిపాదించడం అన్యాయమన్నారు. ప్రస్తుతం కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తోందని తెలిపారు.ఆటో డ్రైవర్లపై అధిక చలాన్లు విధించడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజంతా కష్టపడి సంపాదించిన ఆదాయం జరిమానాలకే సరిపోతోందని అన్నారు. ప్రభుత్వాలు ఎల్లప్పుడూ పేదలు, కార్మికులు, ఉద్యోగుల పక్షాన ఉండాలని సూచించారు.ఐటీ, ఫార్మా రంగాల్లో కూడా ఉద్యోగ భద్రత కోసం ట్రేడ్ యూనియన్లు అవసరమని కవిత పేర్కొన్నారు. జీనోమ్ వ్యాలీలో ఇటీవల వందలాది మంది తెలుగు ఉద్యోగులను తొలగించిన ఘటనను ప్రస్తావిస్తూ, యూనియన్లు లేకపోవడం వల్లే ఉద్యోగులు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, కార్మికులు సంతోషంగా పనిచేసే వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించినప్పుడే దేశం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌పై కుట్రలు ఆపకుంటే ముట్టడి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**ముద్ర, హైదరాబాద్:** జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి పై కుట్రలు చేసి పదవి నుంచి తొలగించే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో జేఎన్‌టీయూను ముట్టడిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీసీ మహిళను అవమానించడం అంటే బీసీ సమాజ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అన్నారు.రాష్ట్రంలో బీసీలు అధిక శాతం జనాభా ఉన్నప్పటికీ, కీలక పదవుల్లో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రధాన విశ్వవిద్యాలయాల్లో ఎక్కువగా అగ్రవర్ణాలకు చెందిన వారికే వైస్‌చాన్సలర్, రిజిస్ట్రార్ వంటి పదవులు దక్కుతున్నాయని, తొలిసారిగా బీసీ మహిళకు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌గా అవకాశం లభించగానే కేవలం 45 రోజుల్లోనే ఆమెను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ప్రభుత్వం బీసీ కులగణన



చేశామని చెప్పడం మాత్రమే కాకుండా, అదే నిష్పత్తిలో ఉద్యోగాలు, పరిపాలనా వ్యవస్థ, విశ్వవిద్యాలయాలు, బోర్డులు, కార్పొరేషన్లు, కీలక పదవుల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు న్యాయమైన వాటా కోరుతున్నామే తప్ప భిక్ష అడగడం లేదని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్నప్పటికీ, అది నిర్ణయాల్లో కనిపించడం లేదని జాజుల విమర్శించారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అధికార పదవుల్లో మాత్రం వారిని పక్కన పెట్టడం సరైన విధానం కాదన్నారు.ప్రొఫెసర్ జయలక్ష్మి ఐఐటీలో ఉన్నత విద్య పూర్తి చేసి, జేఎన్‌టీయూలో 27 ఏళ్లపాటు వివిధ హోదాల్లో సేవలందించి అర్హత, అనుభవం ఆధారంగా రిజిస్ట్రార్‌గా నియమితులయ్యారని చెప్పారు. జేఎన్‌టీయూ చరిత్రలో తొలి మహిళా, తొలి బీసీ రిజిస్ట్రార్‌గా ఆమెకు అవకాశం దక్కిందని, అలాంటి వ్యక్తిని 45 రోజుల్లోనే తొలగించే ప్రయత్నం చేయడం మహిళా లోకానికే కాకుండా బీసీ సమాజానికి అవమానమని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయలక్ష్మి పరిపాలనలో ఎలాంటి తప్పిదం చేయనప్పుడు ఆమెను తొలగించాలనే వార్తలు ఎందుకు వస్తున్నాయో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ 24 గంటల్లో ఈ అంశాన్ని పునఃసమీక్షించి జయలక్ష్మి కి న్యాయం చేయాలని కోరారు.అలా చేయకపోతే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థి, యువజన సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి, అవసరమైతే వేలాది మందితో జేఎన్‌టీయూను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కనకాల శ్యామ్ కుర్మా, ఉప్పరి శేఖర్ సగర, ఈడిగ శ్రీనివాస్ గౌడ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించిన ఈసీఐ కార్యదర్శి

**ముద్ర, మేడ్చల్ జిల్లా ప్రతినిధి:** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కీసర మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని 174, 175 పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం పురోగతిని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం సమీక్షించారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు, ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి వంద శాతం లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలు తీసుకోవాలని బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) ఆదేశించారు.పోలింగ్ కేంద్రం–175లో



మొత్తం 598 మంది ఓటర్లకు గాను 538 ఎన్యుమరేషన్ ఫారాలు (89.80 శాతం) డిజిటలైజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన 60 ఫారాల్లో 27 మంది ఇతర ప్రాంతాలకు మారగా, 18 మంది మృతి చెందినట్లు, 13 మంది డబుల్ నమోదులు, ఇద్దరు గైర్హాజరుగా గుర్తించినట్లు వివరించారు.పోలింగ్ కేంద్రం–174లో మొత్తం 998 మంది ఓటర్లకు గాను 843 ఎన్యుమరేషన్ ఫారాలు (84.37 శాతం) డిజిటలైజ్ చేయగా, 155 ఫారాలు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. వాటిలో 90 మంది ఇతర ప్రాంతాలకు మారడం, 31 మంది మృతి చెందడం, 34 మంది డబుల్ నమోదు కేసులుగా గుర్తించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ 88.92 శాతానికి చేరినట్లు ఆర్‌డీఓ, ఈఆర్‌వో శ్రీ నల్ల వెంకట్ రెడ్డి ఈసీఐ కార్యదర్శికి వివరించారు. మిగిలిన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో డిప్యూటీ కలెక్టర్ జయచంద్ర రెడ్డి, తెలంగాణ సీఈఓ కార్యాలయ అధికారులు, కీసర ఆర్‌డీఓ నల్ల వెంకట్ రెడ్డి, తహసీల్దార్ పీ. యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై బీజేపీ ఆందోళన

**ముద్ర, కాప్రా:** ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ ఛార్జీల బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజు బకాయి–బీజేపీ లడాయి" కార్యక్రమంలో ఈసీఐఎల్ ప్రాంతంలోని కళాశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు రూ.15 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. హాస్టళ్లలో సౌకర్యాల లేమి, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.





# స్వర్ణ సొబగులతో మెరిసిన నిమిషాంబిక

**ముద్ర, బోడుప్పల్:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి శ్రీ మాతా నిమిషాంబికా అమ్మవారు ఆషాడ మాసం మూడో శుక్రవారం సందర్భంగా మంగళప్రదమైన పసుపును అలంకరించుకుని బంగారు వర్ణంలో మెరిసిపోతూ దివ్యమైన అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. బోడుప్పల్ పెంటారెడ్డి కాలనీలో వేంచేసివున్న అమ్మవారిని శుక్రవారం ఉదయం నుంచే వేలాదిగా భక్తులు దర్శనం చేసుకున్నారు. ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్ కుమార్, సెట్లర్ కళావతి, ప్రధాన కార్యదర్శులు కె. అశోక్ కుమార్, సంగు శ్రీనివాస్, రాష్ట్ర నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిచెర్ల శ్రీనివాస్ రావు ఆలయంలో వుండి భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ట్రస్ట్ ధర్మకర్తలు బి.హిమచందర్, వై.చంద్రశేఖర్, ఎస్.గౌరీశంకర్, ఎమ్.శ్రీనివాస్ రావు, ఎమ్.సాయి బాబా (శ్యామ్), డి.సతీష్, రామగిరి శ్రీకాంత్, ఎన్.శ్రీకాంత్, ఎన్.రామకృష్ణ, ఎన్. మోహన్, డి. రామక్రిష్ణ, ఎన్. శ్రీధర్, వెంకట్ రాజా రావు తదితరులు ఆలయంలో భక్తుల తాకిడిని పర్యవేక్షించారు.



# నకిలీ డీఏపీ విక్రయించే షాప్ యజమానులపై చర్యలు తీసుకోవాలి

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య డిమాండ్**



**ముద్ర ప్రతినిధి, తాండూర్:** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం యాలాల్ మండలంలో (కెవిపిఎస్) (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ) వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాలాల మండల తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప లు మాట్లాడుతూ... వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం ఫలితం గానేఫర్టిలైజర్ షాపుల యజమానులు రైతులకు యూరియా,డిఏపి,నకిలీ విత్తనాలు అమ్ముతూ రైతులను పూర్తిగా మోసం చేసి దోపిడీ గురి చేస్తున్నారు అని అన్నారు.ఫర్టిలైజర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధరకు యూరియా,డిఏపి అమ్మాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తక్షణమే వ్యవసాయ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ గారు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి నకిలీ DAP అమ్ముతున్నా ఫర్టిలైజర్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించాలని అన్నారు. యూరియా కోసం రైతులందరూ ప్రభుత్వం పెట్టిన యాప్ ద్వారా స్మార్ట్‌ఫోన్లో బుక్ చేసుకోవాలని నిబంధన పెట్టించడం జరిగింది.ఈ యొక్క యాప్ పూర్తిగా రద్దు చేయాలని పేద రైతులు అనేక మందికి స్మార్ట్ ఫోన్ లేక యూరియా బుక్ చేయక తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు.గతంలో ఏదైతే యూరియా,డి ఏ పి ఎరువులను మండల స్థాయిలలో పంపిణీ చేసిందో అదే విధంగా పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ అధికారులు రైతుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఫర్టిలైజర్ యాజమాన్యాలపై చర్య తీసుకోకపోతే వికారాబాద్ జిల్లాలోని రైతులందరి ని ఐక్యం చేసి,కెవిపిఎస్,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, భారత వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు తక్షణ సహాయ సేవలు అందించేందుకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. భారీ వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్, విద్యుత్, నీటిపారుదల, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువుల పరిసరాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నీటితో నిండిన రహదారులను దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయత్నించవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు. చెట్లు కూలిపోయే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని, చిన్నారులు, వృద్ధుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ముంపు, రవాణా అంతరాయం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని తెలిపారు. అందిన ప్రతి సమాచారంపై సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి అవసరమైన సహాయక చర్యలు చేపట్టేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.అన్ని మండలాల తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తమ పరిధిలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అధికారుల సూచనలు, వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పని సరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు జిల్లా కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు 040–23237416, 9704958473 కు సంప్రదించాలని కలెక్టర్ నారాయణరెడ్డి సూచించారు.

# పీఎంజీఎస్‌వై కింద మరిన్ని నిధులివ్వండి



**ముద్ర, మల్కాజిగిరి:** తెలంగాణ బీజేపీ ఎంపీలతో కలిసి కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ , రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీఎంజీఎస్‌వై కింద తెలంగాణకు మరిన్ని గ్రామీణ రహదారులు, పీఎంఏవై కింద అర్హులైన పేద కుటుంబాలకు అధిక సంఖ్యలో గృహాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం మరింత సహకారం అందించాలని కోరారు. సమావేశంలో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, మాధవనేని రఘునందన్ రావు, గోడం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 1.08.2026
www.mudranews.in | @mudranews



**టాయిలెట్స్ : వెస్ట్రన్ టాయిలెట్ అందరికీ కాదు**

వృద్ధులు, గర్భిణులు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి వెస్ట్రన్ టాయిలెట్ అనుకూలం. శారీరక ఇబ్బందులు ఉన్నవారికి ఇది మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.అవసరాన్ని బట్టి టాయిలెట్ ఎంపిక చేసుకోవడం మంచిది.



# మారు మూల ప్రజలకు మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిని పునర్నిర్మిస్తాం.
- ఆగస్టు 4న ఎంఎన్‌జే ఆసుపత్రి ఆధ్వర్యంలో మరో ఆరోగ్య శిబిరం.

**మహాదేవపూర్, ముద్ర:**

మారు మూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శుక్రవారం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో ఐడిబిఐ సహకారంతో ఎంఎన్ జే ఆసుపత్రి, ఓమెగా ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్, కంటి నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పరీక్షలు నిర్వహించే ప్రణాళిక ఉందన్నారు. హెల్త్ ఏటీఎం ద్వారా 64 రకాల పరీక్షలు వేగంగా నిర్వహించి, ఐదేళ్ల పాటు రిపోర్టులు భద్రంగా




ఉంచే సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు, ఈసీజీ వంటి సేవలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, శిథిలావస్థలో ఉన్న మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఆగస్టు 4న మరో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కాటారం డివిజన్ లో ఇప్పటివరకు 680 మందికి, మంథని నియోజకవర్గంలో 45 వేల మందికి ఉచిత కంటి చికిత్సలు అందించినట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఆసుపత్రిలో కొత్త వైద్య పరికరాలను ప్రారంభించి పరిశీలించి, వైద్యులను సత్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, విబిజి రాంజీ రాష్ట్ర సభ్యులు దండు రమేష్, కాటారం ఆర్డిఓ రవీందర్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ రవీంద్ర నాథ్, అంకాలజిస్టు డా సంతోష్ రెడ్డి, వైద్యులు సర్పంచ్ హసీనా భాను అక్బర్, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య, పిఏసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఐడిబిఐ మేనేజర్ చంద్ర మౌళీశ్వర రెడ్డి, కాళేశ్వరం దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి

**హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఎస్ఐఆర్ ప్రక్రియ, ప్రజావాణి, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష..**

**ముద్ర, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం రాత్రి హుజూరాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ పనితీరును పరిశీలించిన ఆమె, ప్రజలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం, ప్రజావాణి, భూ భారతి–సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి, పారదర్శకంగా, వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్యం, తాగునీరు, ఆరోగ్య సేవలు, వర్షాకాల ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.



## విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం..

**ముద్ర, హుజూరాబాద్ :** హుజూరాబాద్ జిల్లా జమ్మికుంటలోని బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థుల మధ్యకు వెళ్లిన ఆమె ఒక్కో విద్యార్థిని ఆప్యాయంగా పలకరిస్తూ చదువు, భోజనం, వసతి, ఆరోగ్యం, పాఠశాలకు వెళ్లే విధానం తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు చెప్పిన సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం హాస్టల్‌లోని గదులు, పడకగదులు, వంటగది, స్టోర్‌రూమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు తదితర నిత్యావసర వస్తువుల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, గడువు ముగిసిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని సిబ్బందికి హెచ్చరించారు. అలాగే రెండు వసతి గృహాల్లో అవసరమైన మరమ్మతులను వెంటనే చేపట్టి భవనాలను మెరుగుపర్చాలని, లోపాలను గుర్తించి సమగ్ర అంచనా వ్యయం సిద్ధం చేయాలని టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్‌కుమార్‌కు ఆదేశించారు. ఈ తనిఖీలో జమ్మికుంట డిప్యూటీ తహసీల్దార్ శంకర్, టీజీడబ్ల్యూఐడీసీ ఏఈ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మైసమ్మ తల్లి దేవాలయం పునః నిర్మాణం చేపట్టాలి

**ముద్ర, కోరుట్ల;** కోరుట్ల పట్టణంలోని గడి బురుజుల వద్ద అతి పురాతనమైనటువంటి శ్రీ గడి మైసమ్మ తల్లికి గతంలో వందల సంవత్సరాల నుండి పూజ కార్యక్రమాలు జరుగుతూ ఉండేవని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, అలాగే బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, కస్తూరి లక్ష్మీనారాయణ, జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్, కన్వీనర్ మాడవేణి నరేష్, జగిత్యాల జిల్లా కార్యదర్శి, సుధావేని మహేష్, జిల్లా



కార్యవర్గ సభ్యులు, తులసి కృష్ణ, గిన్నెల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులు, మ్యకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఇంటింటికీ టీడీపీ'

**ముద్ర, అమరావతి:** తెలుగుదేశం పార్టీ చేపట్టిన "ఇంటింటికీ టీడీపీ – 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి–సంక్షేమం" కార్యక్రమం ఐదో రోజూ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగింది. శుక్రవారం ఒక్కరోజే సుమారు 2.80 లక్షల ఇళ్లను కూటమి నాయకులు, కార్యకర్తలు సందర్శించగా, ఐదు రోజుల్లో మొత్తం 12 లక్షల ఇళ్లకు చేరుకుని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పార్టీ శ్రేణులను మంత్రి నారా లోకేష్ అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో ప్రతి ఇంటికీ చేరాలని పిలుపునిచ్చారు.

## శాశ్వత పరిష్కారం కల్పించేలా చర్యలకు ఆదేశం

**కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**



**ముద్ర, కోరుట్ల :** వర్షాల కారణంగా దెబ్బతిన్న కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలోని లో–లెవెల్ బ్రిడ్జిని శుక్రవారం రోజు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ పరిశీలించారు. బ్రిడ్జి పరిస్థితి గురించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని కోరారు. మిషన్ భగీరథ ప్రధాన పైపులు విరిగిపోవడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయిందని పేర్కొంటూ, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి ఆయా గ్రామాలకు వీలైనంత త్వరగా తాగునీటిని పునరుద్ధరించాలని సూచించారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

**ముద్ర, కొత్తపల్లి:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ప్రతిష్ఠాత్మక "సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్" అందుకుని లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో చోటు సంపాదించారు. ఈ సందర్భంగా కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో ప్రత్యేక అభినందన సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో విజయాలను లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం కృషి చేస్తే సమాజంలో విశిష్ట గుర్తింపు, గౌరవం సాధించగలరని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే అల్ఫోర్స్ లక్ష్యమని పేర్కొన్నారు.

గత 36 ఏళ్లుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థానాలకు చేర్చాయని తెలిపారు. విద్యారంగంలో అసాధారణ నాయకత్వం, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సాధికారత, విద్యాసంస్థల అభివృద్ధి, సామాజిక సేవల పట్ల అంకితభావాన్ని గుర్తించి యునైటెడ్ కింగ్డమ్‌కు చెందిన సంస్థ ఈ "సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్"ను ప్రదానం చేయడం ఎంతో గర్వకారణమని అన్నారు.

విద్యారంగంలో చేసిన సేవలకు గుర్తింపుగా లభించిన ఈ అంతర్జాతీయ గౌరవం అల్ఫోర్స్ విద్యా విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు,




సేవా సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు, క్రీడా సంఘాల ప్రతినిధులు డాక్టర్ నరేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు.

ఈ గౌరవానికి కారణమైన తల్లిదండ్రుల విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ నరేందర్ రెడ్డి, అంకితభావంతో పనిచేస్తున్న అల్ఫోర్స్ అధ్యాపకులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అల్ఫోర్స్‌కు లభిస్తున్న ప్రతి గౌరవం అందరి సమిష్టి కృషి ఫలితమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'సర్' పరిశీలన



**ముద్ర, హుజూరాబాద్ :** హుజూరాబాద్ నియోజకవర్గ SIR టీపీసీసీ కోఆర్డినేటర్ సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి రాంపూర్ ,రంగాపూర్ గ్రామాలలో సూపర్వైజర్లతో బిఎల్ఏ లతో పర్యవేక్షించారు. అందరు ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపించి ఇచ్చారా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. చివరి మూడు రోజులు కూడా అప్రమత్తంగా ఉండాలని బిఎల్ఏ లకు సూచించారు.

## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలి....**
**ఆర్డీవోకు బీసీ యువజన సంఘం వినతి**



**ముద్ర, కోరుట్ల :** విద్యార్థుల ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు, పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు నీలం వెంకటేష్ సంయుక్త పిలుపు మేరకు బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను కోరారు. 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ.8,000 కోట్ల ఫీజు బకాయిలను యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని, కొత్త విధానాలతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా చూడాలని అన్నారు. విద్యార్థుల హక్కు విద్య – ఫీజు రీయింబర్స్‌మెంట్ మా హక్కు" అని నినదిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా తక్షణమే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు నిమ్మల రంజిత్ కుమార్, సురేందర్, పట్టణ అధ్యక్షులు ఏనుగందుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి



**ముద్ర, కోరుట్ల :** గత రెండు, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మెట్‌పల్లి పట్టణంలో దెబ్బతిన్న ఇండ్లు, రోడ్లు, ఇతర భవనాలను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. భారీ వర్షాల ధాటికి పట్టణంలోని పలు వార్డుల్లో ఆస్తి నష్టం సంభవించింది. 3వ వార్డులో శిథిలావస్థలో ఉన్న ఒక ఇంటి గోడలు వర్షాలకు పూర్తిగా కూలిపోగా 16వ వార్డు లో లక్ష్మీ థియేటర్ ఎదురుగా ఉన్న ఒక షాపులో సీలింగ్ కూలిపోయింది. దీనితో షాపులోని కంప్యూటర్లు, ఫర్నిచర్ భారీగా ధ్వంసమయ్యాయి. అలాగే 11వ వార్డు లో పెద్ద చెరువు దగ్గర ఉన్న ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో చుట్టూ వర్షపు నీరు చేరి స్కూల్ వెళ్ళడానికి ఇబ్బంది మారడంతో వెంటనే రాకపోకలను పునరుద్ధరణ చేశారు. 22వ వార్డు ప్రభుత్వ పాఠశాల భవనం గోడలకు పగుళ్లు ఏర్పడి వర్షపు నీరు లోపలికి చేరి బుక్స్, ఫర్నిచర్ తడిసిపోయాయి.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పర్యటనలో శిథిలావస్థలో ఉన్న భవనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల వల్ల తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా శిథిలావస్థలో వున్న ఇంటి లో ఉండే వారిని పునరవాస కేంద్రంకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి చైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, రెబ్బస్ మహేష్, నాయకులు అరిసె మురళి, అలాగే ఇతర మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు ప్రారంభించిన జువ్వాడి

**హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు....**

**ముద్ర, కోరుట్ల :** మెట్ పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి బోనాల సందర్భంగా శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయానికి వెళ్లే దారికి ఇటీవల సీసీ రోడ్డు మంజూరు చేయగా పని పూర్తి అవ్వడంతో రోడ్డు ను ప్రారంభించారు. జువ్వాడి వెంట మెట్ పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండలింగాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు వున్నారు.



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 01.08.2026
www.mudranews.in | @mudranews



**టాయిలెట్స్ :**



పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి పబ్లిక్ వెస్టన్ టాయిలెట్ సీట్లను ఉపయోగించే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి.టాయిలెట్ ఉప యోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# ఆగస్టు 3 లోపు ప్రతి ఓటరు గణన ఫారాన్ని సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర**




**ముద్ర ప్రతినిధి, ఖమ్మం:** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు గణన ఫారాన్ని ఆగస్టు 3 లోపు తప్పనిసరిగా సమర్పించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతిని ధులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగు తోందన్నారు. 31,967 మంది మృతి చెందిన ఓటర్లు, 10,060 డబుల్ ఎంట్రీలు, 94 వేల మంది శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లుగా గుర్తించినట్లు చెప్పారు. ఇంకా సుమారు 31 వేల మంది ఓటర్లు గణన ప్రక్రియకు స్పందించడం లేదని, వీరిలో అధిక సంఖ్యలో ఖమ్మం నగరానికి చెందిన వారు ఉన్నారని తెలిపారు. గణన ఫారాలు పూరించి ఇవ్వని పక్షంలో సంబంధిత ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటరు జాబితా నుంచి తొలగించబడే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే అనంతరం అవసరమైన ధృవపత్రాలతో ఫారం-6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల నమోదు అధికారులు రాజకీయ పార్టీలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నారని, రాజకీయ పార్టీలు కూడా తమ కార్యకర్తలు, మద్దతు దారులను చైతన్యపరచి గడువులోగా గణన ఫారాలు సమర్పించేలా చూడాలని కోరారు. శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్లు ఆయా ప్రాంతాల్లో ఓటరుగా నమోదు అయ్యారా లేదా అనే విషయాన్ని కూడా రాజకీయ పార్టీలు తమ స్థాయిలో నిర్ధారించాలని సూచించారు. జిల్లాలో అందిన సుమారు 10 లక్షల గణన ఫారాల్లో 42 వేల మంది ఓటర్ల మ్యాపింగ్ పూర్తి కాలేదని, వారికి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించేందుకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ధృవీకరణ పత్రం అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డీఆర్వో సి.హెచ్. రామ్మూర్తి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి డి. సౌజన్య, బీఆర్ఎస్ ప్రతినిధులు రమేష్, వేణుగోపాల్, వెంకటరావు, బీజేపీ ప్రతినిధి రాజేష్, టీడీపీ ప్రతినిధి కృష్ణప్రసాద్, బీఎస్పీ ప్రతినిధి రామయ్య, ఆప్ ప్రతినిధి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఎన్యుమ రేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల నమోదు మరియు సవరణ ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సేకరించిన ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్ణీత గడువు కంటే ముందుగానే పూర్తి చేసే విధంగా అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ దాదాపు పూర్తి అయ్యిందని అన్నారు.ఇంకా ఏమి అయినా ఎన్యూమరేషన్ ఫారాలు అందించని వారిని గుర్తించి బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా ఫారాలను బూత్ స్థాయి అధికారులకు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని చలో హైద్రాబాద్




**ముద్ర, దేవరకొండ:** ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పిఆర్సి, డీఏలు వెంటనే ప్రకటించాలని సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని నేడు ఆగస్టు 1న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని ఉపాధ్యాయ సంఘాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యా యులంతా మూకుమ్మడిగా సెలవు పెట్టి విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వం పదేపదే ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ఉపాధ్యాయుల సమస్యలపై స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని నేటి ధర్నాతోనైనా ప్రభుత్వం కళ్లు తెరుస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. వారివెంట తపస్ కొండమల్లేపల్లి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొమిరి సైదులు, బొమ్మ రవి, జిల్లా కార్యదర్శి బద్దెల అంజయ్య, శ్రీకాంత్ రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరమైన గుంతలను పూడ్చాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** భువనగిరి పట్టణ 22, 8 వ వార్డు పరిధిలోని నల్లగొండ చౌరస్తా దగ్గర న్యూ రామ్ నగర్ వెళ్లే మలుపు వద్ద ప్రమాద కరంగా ఉన్న గుంతలు వెంటనే పూడ్చాలని ఆర్&బి డీఈఈ కి వార్డు కౌన్సిలర్లు వినతిపత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు స్కూల్ పిల్లలు, ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, తాహెరా బబ్లు, నాయకులు కొల్తూరి కిషోర్ పాల్గొన్నారు.

# న్యాయవాది నిరంతర విద్యార్థిగా ఉంటూ అధ్యయనం చేయాలి

**:జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు**




**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** న్యాయవాది నిరంతర విద్యార్థిగా ఉండాలని అధ్యయనం నిరంతరకంగా ఉంటేనే న్యాయవాది న్యాయతగా ముందుకు పోగలుగుతాడని జయరాజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పిలుపు నిచ్చారు. బార్ అసోసియేషన్ హాల్లో ఐలు ఆధ్వర్యంలో శుక్రవారం ఇస్మాయిల్ స్మారకంగా సైబర్ క్రైమ్స్ ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ అనే అంశంపై సెమినార్ ను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్నటువంటి సమాజ స్థితిలో సైబర్ క్రైమ్స్ అనేది విపరీతంగా మారుతున్నాయని సైబర్ కేసుల నుండి తీసుకొని వాదించాలంటే అవగాహన ఉండాలని చట్టంపై పట్టు సాధించాలని కోరారు. బార్ కౌన్సిల్ మెంబర్ మందడపు శ్రీనివాసరావు, పార్థసారథి, ఐలు రాష్ట్ర కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు జిల్లా అధ్యక్షుడు బొల్లెపల్లి కుమార్, మూర్తి, నాగారం అంజయ్య, రవీందర్ రెడ్డి, లింగారెడ్డి, నరసింహ యాదవ్, జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గడ్డం నరసింహ, పిడుగు ఐలయ్య, శంకర్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# నషా ముక్త్ యువ వికసిత్ భారత్ పోస్టర్ ఆవిష్కరణ

**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ నల్లగొండ ఆధ్వర్యంలో నిర్వహించే నషా ముక్త్ యువ వికసిత్ భారత్ కార్యక్రమ పోస్టర్ ని ఎస్ ఎల్ ఎన్ ఎస్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న ఎస్ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించబడన్నారు. యువతకు 8 రకాల కాంపిటీషన్స్ నిర్వహించడం జరుగుతుందని తఈ కాంపిటీషన్స్ లో యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్ పులిపాక అంబేద్కర్, నవ భారత్ యువజన సంఘం అధ్యక్షుడు సరగడ కరుణ్, శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణు, పాల్గొన్నారు. వివరాలకు 9848666536, 9059798602,8186088569 సంప్ర దించాలన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని విద్యార్థుల మహాధర్నా



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** విద్యార్థులకు రావలసిన 10 వేల కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వేల మంది విద్యార్థులతో భువనగిరిలో శుక్రవారం మహా ధర్నా నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ పాత పద్ధతిలోనే విద్యార్థులకు బకాయిలు చెల్లించాలని విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్ల మీద రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న మీద చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని మూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారని కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల అనిల్,చిల్లర యశ్వంత్,జినుకల జస్వంత్,అరుణ్,ప్రవీణ్,శివ, లవ్దే రామ్ చరణ్ నాయక్ ,లింగస్వామి, శ్రీకాంత్, హరీష్, దామోదర్, ప్రశాంత్, లోకేష్, మానస,సంతోష, శైలజ, విగ్నేశ్వరి, మౌనిక, సాత్విక పాల్గొన్నారు.



## ఖమ్మంలో ర్యాలీ

**ముద్ర, ఖమ్మం:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీజేపీ రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపు మేరకు పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం ఆర్డీవో వినతిపత్రం స్వీకరించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు రాకేష్ దత్త మాట్లాడుతూ, రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించ కపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

# తెలంగాణకు మరిన్ని గ్రామీణ రహదారులు, ఇళ్లు మంజూరు చేయండి

**కేంద్రాన్ని కోరిన ఎంపీ ఈటల రాజేందర్**



**ముద్ర, న్యూఢిల్లీ:** తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద మరిన్ని గ్రామీణ రహదారులు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన పేద కుటుంబాలకు అధిక సంఖ్యలో ఇళ్లను మంజూరు చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ & రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ను కోరారు.శనివారం న్యూఢిల్లీలో తెలంగాణ బీజేపీ ఎంపీలతో కలిసి కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈటల రాజేందర్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి కేంద్రం మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణకు రహదారుల మంజూరు అవసరమని, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు మరిన్ని గృహాలను కేటాయించాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, మాధవనేని రఘునందన్ రావు, గోడం నగేష్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం కావాలని వారు ఆకాంక్షించారు.

# అందుబాటులోకి ఫ్యామిలీ సర్టిఫికెట్లు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**ముద్ర, హైదరాబాద్:**రాష్ట్రంలో ఉన్న పౌరులు, పౌరులు, వారి కుటుంబ సభ్యుల వివరాలు ఏ సంస్థ, ఏ వ్యవస్థ అడిగినా అందివ్వటానికి ఉపయోగపడేవిధంగా ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం ఈ 'ఫ్యామిలీ సర్టిఫికెట్ ని అందిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం నాడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ లో ఏర్పాటు చేసిన ఎస్.ఐ.ఆర్ అవగాహన సదస్సులో ఆయన మట్లాడారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఫహీమ్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేషన్ కార్డు పొందుతూ తద్వారా రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసే సరుకులు, ఆరోగ్యశ్రీ, సన్నబియ్యం ఇతరత్రా పథకాలను రాష్ట్ర ప్రజలు పొందుతున్నారు. ఇలా ప్రభుత్వ పథకానలు పొందుతూ.. రాష్ట్ర కుటుంబ సభ్యులుగా ఉన్నటువంటి వివరాలకు సంబంధించిన సమాచారాన్ని తహశీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ కుటుంబమైనా వారికి సంబంధించిన సమాచారం, కుటుంబ సభ్యుల సమాచారం కావాల నుకుంటే తహశీల్దార్ ఆఫీస్, మీసేవ కేంద్రానికి వెళ్లి ఈ 'ఫ్యామిలీ సర్టిఫికెట్' పొందవచ్చని ఆయన చెప్పారు. దీనివల్ల ఎవరైనా ఈ రాష్ట్రంలో ఏ వ్యవస్థలైనా, ఏ సంస్థలైనా మీ కుటుంబ వివరాలకు సంబంధించి ఎవరైనా అడిగితే ఆ వ్యవస్థలకు, ప్రభుత్వ సంస్థలకు, ఈ సమాచారం ఇవ్వటానికి ఉపయోగకరంగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# జంగు సైరన్ మోగించాలి

**సూర్యాపేట రైల్వే ఉద్యమంపై విశ్లేషణాత్మక వ్యాఖ్య**
**రాష్ట్ర ఉత్తమ జర్నలిస్టు అవార్డు గ్రహీత డాక్టర్ కృష్ణ బంటు**

**ముద్ర ప్రతినిధి, సూర్యాపేట:** సూర్యాపేటకు రైలు కావాలి, రైల్వే స్టేషన్ కావాలి, బుల్లెట్ రైలు కావాలి. ఇవన్నీ ప్రజల న్యాయమైన ఆకాంక్షలే. అయితే గత కొన్ని రోజులుగా సాగుతున్న ఉద్యమం మాత్రం ఇప్పటికీ పాత తరహా మూస పద్ధతులకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఢిల్లీలో వినిపించాల్సిన డిమాండ్ గల్లీ స్థాయిలోనే తిరుగు తుండటంతో ఫలితం కనిపించడం లేదని పలువురు అభి ప్రాయపడుతున్నారు.రైల్వే లైన్ వేస్తామని ప్రకటించి, తరువాత మాట మార్చిన ప్రభుత్వాల వైఖరిని ఎదుర్కో వాలంటే కొత్త తరహా ఉద్యమం అవసరం. స్థానిక సమావేశాలు, రౌండ్ టేబుళ్లు, సంతకాల సేకరణ, రాస్తారోకోలు మాత్రమే సరిపోవని, ఉద్యమాన్ని హైదరాబాద్, ఢిల్లీ స్థాయికి తీసుకెళ్లాల్సిన సమయం వచ్చిందని మేధావులు సూచిస్తున్నారు.అధికార పార్టీ నాయకులు ఎక్కడ?సూర్యాపేట రైల్వే డిమాండ్ కొత్తది కాదు. సంవత్సరాలుగా ప్రజల మనసుల్లో ఉన్న ఆవేదన. కానీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు గానీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నాయకులు గానీ ఈ అంశంపై బహిరంగంగా ముందుకు రావడం లేదనే ప్రశ్న ప్రజల్లో పెరుగుతోంది. తమ తమ ప్రభుత్వాల వద్ద సూర్యాపేట ప్రజల డిమాండ్‌ను బలంగా వినిపిం చాల్సిన బాధ్యత అధికార పార్టీలదేనని స్థానికులు చెబుతున్నారు.ఉద్యమ పంథా మారాలిప్రస్తుత పరిస్థితుల్లో సూర్యాపేట రైలు సమస్యను రాష్ట్ర, జాతీయ స్థాయిలో విని పించాలంటే హైదరాబాదులోని ధర్నా చౌక్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించి, తరువాత ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనను కొనసాగించాల్సిన అవసరం ఉందని ఉద్యమకారులు భావిస్తున్నారు. అక్కడి నుంచి కేంద్ర మంత్రులు, రైల్వే మంత్రిత్వ శాఖ, ప్రధాన మంత్రికి నేరుగా వినతిపత్రాలు సమర్పించి ఒత్తిడి పెంచాలని సూచిస్తున్నారు.రాజకీయ నిర్ణయమే కీలకంతె లంగాణ ఉద్యమం చివరకు రాజకీయ నిర్ణయంతోనే ఫలించింది. అలాగే సూర్యాపేట రైల్వే అంశం కూడా రాజకీయ చర్చకు వచ్చి, అధికారంలో ఉన్న నాయకులపై ఒత్తిడి పెరిగితేనే పరిష్కారం సాధ్యమవుతుందని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు. స్థానిక ఆందోళనలతో పాటు రాష్ట్ర, కేంద్ర స్థాయి ప్రజాప్రతినిధులను ఉద్యమంలో భాగ స్వాములను చేయడం అత్యంత కీలకమని అభిప్రాయపడు తున్నారు.ఐక్య ఉద్యమమే మార్గంసూర్యాపేటకు రైలు కావాలంటే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, మేధావులు, విశ్రాంత ఉద్యోగులు ఒక్కటై ఒకే డిమాండ్‌తో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రిని కలిసి సమస్యను సమగ్రంగా వివరించే సమన్వయ ఉద్యమం జరిగితేనే రైల్వే కల సాకారం కావచ్చని పలువురు అభిప్రా యపడుతున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
శనివారం 01.08.2026
www.mudranews.in | @mudranews



**టాయిలెట్స్ :**

వెస్ట్రన్ టాయిలెట్ వాడితే ఈ చిట్కా పాటించండికాళ్ల కింద చిన్న స్టూల్ పెట్టుకుని కూర్చోవడం మంచిది.దీ నివల్ల స్క్వాటింగ్ భంగిమకు దగ్గరగా ఉండే ప్రయోజనం లభించవచ్చు.మలవిసర్జన కొంత సులభంగా జరిగే అవకాశం ఉంటుంది.



# సంవత్సరాల తరబడి ఒకే పంట వేస్తే దుష్ప్రభావం

***సలఫైడ్ ఎక్కువ కావడం వల్ల పంట నష్టం వ్యవసాయ శాస్త్రవేత్త డా, పల్లవి రెడ్డి**



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :** సంవత్సరాలనుండి పొలంలో ఒకే పంట వేస్తే పంట పై దుష్ప్రభావం ఏర్పడవచ్చని సిద్దిపేట వ్యవసాయ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. పల్లవి తెలిపారు. శుక్రవారం సిద్దిపేట జిల్లాలోని వివిధ గ్రామాలలో పోల్లాల్ని సందర్శించారు. ఈ సందర్భంగా వరి నారు మడి ప్రధాన పొలంలో సల్ఫేడ్'' దుష్ప్రభావాన్ని గమనించామని తెలిపారు. వానాకాలం, వేసంగిలో ఒకే పొలంలో సంవత్సరాలు తరబడి వరి సాగుచేయడం వలన వరిలో ''సల్ఫేడ్'' దుష్ప్రభావాన్ని గమనించవచ్చని. ''సల్ఫేడ్'' దుష్ప్రభావం వలన 30-50 శాతం వరకు పంట దిగుబడి నష్టపోవడం జరుగుతుందన్నారు. వరిలో ఇటువంటి పరిస్థితికి కారణం స్థానికంగా అధిక నీటి ముంపు, తగిన రీతిలో పంట వేర్లకు గాలి అందకపోవటం నేలలో రసాయన చర్యల వలన మార్పు చెందడం. ఇనుము ధాతువు లోపం ఉండే పొలాల్లో అలాగే బరువు నేలల్లో సల్ఫేడ్ (గంధకం) కలిగిన 20-20-0-13 లాంటి కాంప్లెక్సులను అధికంగా వాడటం లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ని గాని లేదా అమ్మోనియం ''సల్ఫేడ్''ని గాని ఎక్కువగా వాడటం వలన ఈ ''సల్ఫేడ్'' దుష్ప్రభావం ఏర్పడుతుందాన్నారు. సాధారణంగా చెరువుల క్రింద పొలాల్లో, కాలువల కింద నీటి పారుదల ఎల్లప్పుడూ ఉండే పొలాల్లో ''సల్ఫేడ్'' దుష్ప్రభావాన్ని ఎక్కువగా గమనిస్తామన్నారు. ఈ ''సల్ఫేడ్'' దుష్ప్రభావం వలన వరి నేలల్లో, పరెట మధ్యకాలంలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా బాగా పెరిగిన పంట మొత్తము పసుపు వర్ణములోకి మారి ఎదుగుదల క్షీణిస్తుంది. నేల నుంచి దుర్గందపు వాసన మొక్కను వేర్లతో సహా బయటికి తీసినప్పుడు కూలిపోయిన గుడ్ల వాసన వస్తుందన్నారు. వేర్లు పూర్తిగా నల్లగా మారి జీవములేక కుళ్ళిన వాసన వస్తుందన్నారు దీని గల ప్రధాన కారణం వర్షం వర్షపు నీటి వలన భూమిలో ఉండే సల్ఫర్ కరిగిపోతుంది. కానీ ఈ సంవత్సరం సిద్దిపేటలో జూన్, జూలై మాసాల్లో రావలసిన వర్షానికన్నా తక్కువగా రావడం, అధిక ఉష్ణోగ్రతలు తో నాటు వేసిన పోల్లాలో సల్ఫేడ్'' దుష్ప్రభావం కనిపించి మొక్కలు చనిపోవడం గమనించడం జరుగుతుందన్నారు. ఇటువంటి ప్రాంతాల్లో 1-2 బండ్ల ఎర్రమట్టి / చెరువుమట్టిని వేసి బాగా కలియబెట్టి ఆరబెట్టడం, భూమిని ఎత్తు చేయటం చేయాలన్నారు. పొలంలో ఎత్తు వంపులు లేకుండా సమానంగా ఉండే విధంగా పొలాన్ని తయారు చేసుకోవాలన్నారు . పంట కాలంలో దుష్ప్రభావం కనిపించినప్పుడు మొక్క వేర్లకు తగిన గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి పంటను ఆరబెట్టాలనారు . అదేవిధంగా పొలాన్ని సన్నని పెర్రెలు వచ్చే వరకు ఆరబెట్టి అప్పుడప్పుడు మళ్ళీ నీరు అందివ్వాలన్నారు . అమ్మోనియం ''సల్ఫేడ్'' వంటి ఎరువులను ఇలాంటి పొలాల్లో వాడరాదు. అలాగే పైపాటుగా 100-150 గ్రా. స్ప్రింట్ (కార్బెండజిమ్+ మంకొజెబ్) మందును 25 కేజీల యూరియాతో కలిపి ఒక ఎకరానికి చొప్పున వేయాలి లేదా కంటఫ్ ప్లస్ / హెక్సాకొనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి చొప్పున కలిపి ఒక ఎకరాకు మందు ద్రావణం పిచికారీ చేయాలి. ఇలా చేసినట్లైతే పంటను ''సల్ఫేడ్'' దుష్ప్రభావం నుండి కాపాడుకోవచ్చని తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లడుతూ వాతావరణం పరిసితులకు అనుగుణంగా పంటలు వేయాలని రైతులకు అవగహన కల్పించాలని . ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగిస్తూ, నీటి అవసరం ఉన్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు తెలుపాలన్నారు .రైతులు సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా జొన్నలు, పెసలు, మినుములు, కంది ఆముదం, కూరగాయలు, పూల తోటలు వంటి పంటలపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన పంటలను వేసుకునేలా చూడాలని తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటకు రైతులను సన్నద్ధం చేయాలన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు వల్ల అధిక లాభాలను సంపాదించవచ్చు అనే విషయాన్ని రైతుల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, హార్టికల్చర్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మౌలాన అజాద్ యూనివర్సిటీలో కోర్సులు సద్వినియోగం చేసుకోవాలి

*** డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో 20 కోర్సులు అందిస్తున్నాం**
*** ఆన్లైన్ కోర్సులు కూడా అందుబాటులో**
*** అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 10**
*** సిద్దిపేట లో త్వరలో కో ఆర్డినేటర్**



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :** మౌలాన అజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీ అందిస్తున్న ఉర్దూ కోర్సు లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ అమన్ ఉబెద్ తెలిపారు. శుక్రవారం అయన సిద్దిపేట లో మాట్లాడుతూ ఉర్దూ మీడియం విద్యార్థులు ఇదొక అద్భుతమైన అవకాశం అన్నారు. డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో దాదాపు 20 కి పైగా కోర్సులు అందిస్తున్నమాన్నారు. ఇందులో ఉర్దూ కాకుండా పీజీ (MA) హిందీ,(MA) ఇంగ్లీష్ సబ్జెక్టు లు అందిస్తున్నమన్నారు. సెప్టెంబర్ 10 వరకు అడ్మిషన్స్ కొనసాగుతాయాన్నారు. అతి త్వరలి సిద్దిపేట లో కో ఆర్డినేటర్ సెంటర్ ను కూడా ప్రారంభిటున్నామని తెలిపారు. కోర్సు ఫీజులో రాయితీ కూడా లాభస్తోందని, sc, st, బీసీ లకు, మహిళ విదర్థులకి ఫీజ్లో ఎక్కువ శాతం రాయితి అందిస్తున్నామని తెలిపారు. ఒక అకాడమీ ఇయర్ లో రెండు వేరు వేరు కోర్సులు చేసుకొనె అవకాశం ప్రభుత్వ కల్పించిందని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవలని సూచించారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైటు ను సందరర్శించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డా,రహ్మత్ హుస్సేన్,డా,అక్మల్ ఖాన్,డా ఇస్మాఫాతిమా,డా, మహవిష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గాలింపు – లభించని వృద్ధుడి ఆచూకీ



**ముద్ర, శేరిలింగంపల్లి:** వర్షపు నీటిలో గల్లంతైన బాలయ్య ఆచూకి ఐదు రోజులు గడిచినా లభించలేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు రాత్రింబవళ్లు పలు విధాలుగా ప్రయత్నించినా ఫలితం లేదు. హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు నాలా లో గల్లంతైన వ్యక్తి బాలయ్య(70) ఆచూకీ కోసం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ లో కొనసాగుతున్న గాలింపు చర్యలో భాగంగా జోనల్ కమిషన్ నారాయణ్ అమిత్ మాలెం పాటి, డీసీ శ్రీనివాస్, డీసీ సేవా ఇస్లావత్, మరియు సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, ఎన్డీఆర్ఎఫ్, జలమండలి అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించిన చైర్మన్ ఆరెక పూడి గాంధీ.గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా, ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు పలు సూచనలు చేశారు. గల్లంతయిన బాలయ్య భార్య ను మరియు కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వైశాలి నగర్ రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు మ్యాన్ హోల్ బాలయ్య జరపడటం చాలా బాధాకరమైన విషయం అని, సంఘటన చాలా దురదృష్టకరం అని, గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా, ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు తెలియచేసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అర్ధరాత్రి రెండు గంటల వరకు నాలా ఔట్ లేట్ మరియు చెరువు ఇన్ లెట్ ఔట్ లెట్ లను క్షుణ్ణంగా స్వయంగా ప్రత్యక్షంగా దగరుండి పరిశీలించారు. ప్రతి మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు క్షుణంగా పరిశీలించలన్నారు.గల్లంతైన వ్యక్తి బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కి ధైర్యంగా ఉండాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహాయం సహకారాలు అందేలా చూస్తానని, తన వంతు సహాయం ఎల్లవేళలో ఉంటుంది అని చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు,కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



**ముద్ర ప్రతినిధి, యాదాద్రి భువనగిరి :** ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని భువనగిరి రూరల్ సిఐ చంద్రబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కూనూరు గ్రామ సర్పంచ్ పాశం శివానంద్ సొంత నిధులతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ఎస్సై అనిల్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, విచారణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని దోషులు తప్పించుకోవడం అసాధ్యమని అన్నారు. గ్రామంలో సర్పంచ్ శివానంద్ తీసుకున్న చొరవ అన్ని గ్రామాల వారు తీసుకోవాలన్నారు.

## కొండాపూర్‌లో వన్ డే–వన్ వార్డ్.. సమస్యల పరిష్కారానికి చర్యలు



**ముద్ర, హైదరాబాద్:** కొండాపూర్ డివిజన్‌లోని మస్తాన్‌నగర్ కాలనీలో నిర్వహించిన వన్ డే–వన్ వార్డ్ కార్యక్రమంలో PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ జి. సృజన, ఇతర అధికారులతో కలిసి కాలనీవాసుల సమస్యలను సమీక్షించారు. రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, తాగునీరు, పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్లు, నాలాల విస్తరణ వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని, పార్కులను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తామని ఆరెకపూడి గాంధీ తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, తడి–పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వడం ద్వారా పరిశుభ్రతకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలి

**అదనపు కలెక్టర్ నగేష్**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగుల గదులను, వంట గదులను ,భోజన శాలను పరిశీలించారు. రోగులతో ముచ్చటించారు. వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యుల అటెండెన్స్ ను చూశారు. రోగులకు మెరుగైన వసతులు కల్పించి, చుట్టు పరిసరాల పరిశుభ్రం చేయాలన్నారు. నాణ్యమైన భోజనాన్ని అందించాలని వైద్య అధికారులకు సూచించారు. డాక్టర్స్ అందరూ అందుబాటులో ఉండాలన్నారు.వెంట ప్రిన్సిపాల్ నితిన్ కాబ్ర, శాకాధిపతి రవీంద్ర కుమార్, రేడియాలజిస్ట్ శారదా దేవి, ఆర్ఎంఓ శైలజ, శ్రీవిద్య ,ప్రియాంక, నిర్మల, వంశీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 1950 నంబర్ కు మెసేజ్ చేస్తే ఓటు వివరాలు

**కలెక్టర్ ప్రతిమా సింగ్**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** ఓటు హక్కు నమోదును 1950 నంబర్ కు మెసేజ్ చేయడం ద్వారా ఓటు నమోదు వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సర్ ప్రక్రియ ముగింపు ఆగస్టు 3తో ముగియనున్నదన్నారు. మూడు రోజులు వ్యవధి మాత్రమే ఉన్నందున ప్రతి ఓటరు తమ ఎన్నికల గుర్తింపు కార్డు నంబర్‌ను టైప్ చేసి 1950 నంబర్‌కు మెసేజ్ పంపడం ద్వారా తమ ఓటు వివరాలను మొబైల్ ఫోన్‌కు సందేశం రూపంలో పొందవచ్చని వివరించారు.ఈ సౌకర్యాన్ని అందరూ వినియోగించుకుని తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని, అవసరమైతే సవరణలు, నమోదు ప్రక్రియలను సమయానికి పూర్తి చేసుకోవాలని సూచించారు.ప్రజలు ఓటు హక్కు విలువను గుర్తించి తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

## బిజెపి మహిళ మోర్చా సిద్దిపేట జిల్లా కమిటీ



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :** భారతీయ జనతా పార్టీ మహిళ మోర్చా సిద్దిపేట జిల్లా కమిటీని శుక్రవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ప్రకటించారు.బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా బొమ్మగోని పద్మ,ఉపాధ్యక్షురాళ్ళుగా కంది విజయ,అంబర్ కవిత,బోడ సునీత,అలేటి సుమతి,ప్రధాన కార్యదర్శులుగా మంచాల నవీన,చిలివేరి కుంకుమరాణి,కార్యదర్శులుగా సకినాల రాణి,రాజుగారి రేణుక,పెద్ది మమత,సుదాగోని చిన్మయి,కోశాధికారిగా గోపారి రేవతి,ఆఫీస్ సెక్రటరీగా నక్షత్రం హేమలత,స్పోక్స్ పర్సన్ గా నాచారం విజయ,తాళ్లపల్లి సుశీల, సోషల్ మీడియా కన్వీనర్ గా దోమ భాగ్య,మన్ కీ బాత్ కన్వీనర్ గా సిరిసిల్ల ఉమా,ఐటీ సెల్ కన్వీనర్ గా కోరెల్ల దివ్య నియామకమైనట్టు అధ్యక్షుడు ప్రకటించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట :** 18వ వార్డు హనుమాన్ నగర్ కు చెందిన బండి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించగా చెంది రెడ్డి రాంరెడ్డి ( సి ఆర్ ఆర్) ఫౌండేషన్ చైర్మన్ చెందిరెడ్డి మహేష్ రెడ్డి (అంజిరెడ్డి ) వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ 5 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు ఉమేష్ యాదవ్, కాలనీ వాసులు కోటగిరి ఎల్లవ్వ, గొర్రె కొమురయ్య, గంగి శ్రీనివాస్, హరీష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంకష్టహర చతుర్థి వేడుకలకు ఘనంగా నిర్వహిస్తాం




**ముద్ర ప్రతినిధి, సిద్దిపేట:** శ్రీ వరసిద్ధి వినాయక సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆగస్టు 2 (ఆదివారం )న స్థానిక వైశ్య భవన్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు బుస్సా విఠల్ ,ప్రధాన కార్యదర్శి దొంతుల శ్రీనివాస్ లు తెలిపారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూఆదివారం సాయంత్రం 7:05 గంటలకు ప్రారంభమయ్యే పూజా కార్యక్రమం రాత్రి 9:20 గంటల వరకు కొనసాగుతుంది. అనంతరం శ్రీ వరసిద్ధి వినాయక సంకష్టహర చతుర్థి అన్నప్రసాద సేవా సమితి, సిద్దిపేట ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.ఈ సమావేశంలో కోశాధికారి పెద్ది సాయి కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by Aliminati Indra Reddy Printed at M/s. Kakatiya Printers, 2-24-96/6, Plot No. 26 & 27, L.N. Colony, New IDA, Uppal, Hyderabad500039, Medchal Malkajgiri Dist., Telangana and Published from H.No.7-32/B, Flat No. 202, Sri Sai Heights, Sri Sai Nagar, Street No. 8, Hasbiguda, Medchal Malkajgiri District, Hyderabad 500007, Editor: Y Narender Reddy, RNI. Reg.No.TELTEL/2013/50413. e mail: mudradaily@gmail.com, Cell 9949193555